పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము, నిస్సత్తువ, నరముల బలహీనత, రక్త,బ్లడ్ ప్రెషర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని జాడ్యములను హరించును. రక్తపుష్టిని,గుండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కాబడినది.

20 రోజుల మందు 40 బొట్లములు రు. 15-0-0 వి. పి 1-0-0

ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరుకును. కేటలాగుఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2. (ఫోన్ నెం: 818)

Regd. No. H-634

NEWS PAPER RECORDS FILE COPY పేజీలు: 7 వయా పైసలు

ఆంధ్రజనత

200796

Andhra Janatha సంపాదకుడు కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

By APPOINTMENT TO HIS EXCELLENCY
The Governor of Andhra

జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారం
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్,
హైదరాబాద్-(ఆం. ప్ర)

హె. ఆ : కర్నూలు
దయచేసి ఎల్లప్పుడూ మా మిఠాయిలనే వాడండి

లెబనాన్ తీరానికి అమెరికా యుద్ధ నౌకల జేరిక

రాజధానిలో 2 వేల మంది సైనికుల ప్రవేశం

జోర్డాన్‌లో కూడా సైనిక దళాలు దిగుతున్నట్టు వార్త

బీరుట్, జూలై 15

అమెరికన్ నౌకా దళాలకు చెందిన సైనికులు 2000 మంది నేటి సాయంత్రం 6-30 గంటలకు (భారత కాలమానం) లెబనాన్‌లో ప్రవేశించారు.

నౌకాదళాలు బీరుట్‌కు దక్షిణంగా ఐదు మైళ్ళ దూరంలో ఉన్న ఖాలిదీ ఆఖాతంవద్ద దిగినవి. వారిలో 1000 మంది వెంటనే బీరుట్ విమానాశ్రయం వైపుకు తరలి వెళ్ళారు. మిగిలిన వెయ్యి మంది బీరుట్ నగరంలోకి వైర్లెస్ వెళ్ళారు.

ఒక ప్రకూయిజర్, రెండు డెస్ట్రాయర్‌లు, టాంకులను దించే మరి రెండు నౌకలతో సహా మొత్తం ఏడు యుద్ధ నౌకలనుంచి వారంతా 41 పడవలలో ఎక్కి తీరానికి తేరుకొన్నారు. అమెరికన్ యుద్ధ నౌకలు తీరానికి ఒక మైలు దూరంలో నిలిచి ఉన్నవి. సైనికులు తీరంమీద దిగేటప్పుడు ఎక్కడా ఎటువంటి ప్రతిఘటన గానిలేదు. ఆకాశం అంచులను అంటుకొని మరొక యుద్ధనౌక కూడా రానవచ్చినది. విమాన వాహక నౌక రావచ్చు.

సైనికులు తీరంమీద దిగుతున్నప్పుడు అమెరికా వత్తన చిహ్నాలతో ఒక జెట్ విమానం కాస్పేపుపై పతిరిగి తర్వాత సముద్రంలోకి దూసుకొని వెళ్ళిపోయినది.

జోర్డాన్‌లో టర్కీ, అమెరికన్ దళాలు

కైరో, జూలై 15

హుస్సేన్ రాజు అభ్యర్థనను పురస్కరించుకొని టర్కీ, అమెరికా దళాలుకొన్ని నేడు జోర్డాన్‌లో అడుగుపెట్టినట్టు ఈజిప్టు మధ్యప్రాచ్య వార్తా సంస్థ అంకారా నుంచి పంపిన వార్తలో వెల్లడించినది.

కైరోరేడియో కూడా ఇదేమాదిరి ఒక వార్తను వెల్లడించినది. అరబ్బీ భాషలో జరిగిన ఈ ప్రసారాన్ని లండన్‌లో అందుకున్నారు:

కైరో రేడియో ఇలా అన్నది:

"హుస్సేన్ రాజు అభ్యర్థనను పురస్కరించుకొని జోర్డాన్‌లో నిన్నటి నుంచి విమానాలమీదుగా టర్కీ అమెరికన్ దళాలు దిగటం ప్రారంభించినవి

అమెరికా చర్యలకు బ్రిటన్ మద్దతు

లండన్, జూలై 15

లెబనాన్‌కు నౌకా దళాలను పంపటంలో అమెరికా తీసికొన్న చర్యకు బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా మద్దతునిస్తున్నదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ నేడు కామన్సు సభలో ప్రకటించారు

అయితే, అమెరికా తీసుకుంటున్న ఈ చర్యలలో బ్రిటన్ పాల్గొనటం లేదని ఆయన స్పష్టం చేశారు.

PURCHASE OUR CONCESSION COUPONS & YOU GET
SAME-DAY SERVICE + DISCOUNT
IN ADDITION TO QUALITY CLEANING
Fashions
ELECTRIC DRY-CLEANERS

బ్రిటన్‌లో ఎడతెరిపి లేకుండా చర్చలు, సైనిక సన్నాహాలు

లండన్, జూలై 15

ఇరాక్ సైనిక విప్లవ పరిస్థితిని గురించి అత్యవసర చర్చలను కొనసాగించే నిమిత్తం బ్రిటిష్ మంత్రి మండలి తిరిగి నేడక్కడ సమావేశమైనది.

మంత్రి మండలి సమావేశాలు ఇలా జరుగుతుండగా, ప్రయాణానికి సర్వసన్నద్ధంగా ఉండమని రెండు సైనిక దళాలకు ఉత్తరువులు జారీ చేయబడినవని అధికారవర్గాలవారు వెల్లడించారు

పై రెండు దళాలలో ఒకటి 19వ బ్రిగేడ్ అని పై వర్గాలవారు వెల్లడించారు, రెండవదళం, ఇక్కడ కొందరు భావిస్తున్నట్టు 39వ బ్రిగేడ్ కాదని మాత్రం పై వర్గాల వల్ల తెలిసినది ఒక దళానికి 48 గంటల నోటీస్ ఇవ్వబడినదనీ కూడా అధికారవర్గాలవల్ల తెలిసినది. నిన్న ఉదయం ఇరాక్ విప్లవవార్తలు వచ్చినప్పటి నుంచి నిర్విరామంగా మంత్రుల స్థాయిలో సమావేశాలు జరుగుతున్నవి. నిన్న ఇరాక్ విప్లవవార్తలు వచ్చిన వెంటనే శ్రీ మాక్మిలన్, శ్రీ లాయిడ్‌గారలు చర్చలు జరిపారు. రక్షణ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ కూడా తరువాత చర్చలలో పాల్గొన్నారు. మంత్రి మండలి సభ్యులు కాని సర్వీసెస్ శాఖలమంత్రులుకూడా సమావేశాలలో పాల్గొన్నారు. సరఫరా శాఖ మంత్రి శ్రీ అబ్రేజోన్, కూడా సమావేశంలో పాల్గొన్నారు ఇరాక్ పరిస్థితిపై నిన్న కుప్పమైన ప్రకటన చేసిన శ్రీ లాయిడ్ నేడు పార్లమెంటులో సంగ్రహ ప్రకటన చేయగలడని ఆశించబడుతున్నది.

ఇరాక్ వ్యవహారంలో బ్రిటన్ జోక్యం అత్యంత సంభవమన్న అభిప్రాయాన్ని బ్రిటిష్ పత్రికలు ప్రకటిస్తున్నాయి.

ప్రధాని శ్రీ మాక్మిలన్, అమెరికా అధ్యక్షుని సలహాలు పాటిస్తున్నారని ఈవినింగ్ స్టాండర్డు వెల్లడించినది బ్రిటిష్ ప్రభుత్వం గైకొనే ప్రతి చర్యకు అమెరికా అమోదముద్ర లభించటం అవసరమని కూడా పై పత్రిక వ్రాసింది;

ఈవినింగ్ స్టాండర్డు ఇంకా ఇలా వ్రాసినది:

"అవసరమైనపక్షంలో ఉభయ ప్రభుత్వాలూ ఐక్యరాజ్య సమితి అనుమతి పొంది ఇరాక్ వ్యవహారంలో జోక్యం కలిగించుకొంటాయి. పరిస్థితి ఇంకా నిమిస్తే అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు సమితి అనుమతి లేకుండానే జోక్యం కలిగించుకొంటాయి.

"ఈ విషయంలో మంత్రి మండలికి ప్రభుత్వ పక్ష ప్రముఖ సభ్యుల సహాయం ఎంతైనా అవసరం. పశ్చిమ రాజ్యాల శ్రేయస్సుదృష్ట్యా గైకొనబడే ఏ చర్యనైనా సమర్థించటానికి కాన్సర్వేటివ్ సభ్యులు సిద్ధంగా ఉన్నారు.'

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూలై 15

ఆరంభ ధర	86 88
ముగింపు ధర	86.82

ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జూలై 16

లెబనాన్‌లోని అమెరికన్‌లను రక్షించటానికి, సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకొనటంలో లెబనాన్ ప్రభుత్వానికి తగిన ప్రోత్సాహం ఇవ్వటానికి 5 వేలకు పైగా అమెరికన్ యుద్ధనౌకా దళాలు లెబనాన్‌లో ప్రవేశిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు 'వైట్ హౌస్' నుంచి చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో అన్నారు.

"యుద్ధానికిదిగాలన్న ఉద్దేశంతోగాని లేదా దాన్ని ప్రేరేపించే చర్యగాగాని ఈ సేనలు అక్కడికి పంపబడటంలేదు" అని అన్నారు ఐసెన్‌హోవర్.

లెబనాన్ అధ్యక్షుడు కామీల్ నిన్నటిదినం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని అమెరికా దళాలు అక్కడ

(మిగతా 4వ పేజీలో)

జోర్డాన్‌లోని ఇరాక్ సేనల ఉపసంహరణకు ఉత్తర్వు

బీరుట్, జూలై 14

జోర్డాన్‌లోని ఇరాక్ సేనలన్నిటినీ స్వదేశానికి తిరిగి రావలసినదిగా ఉత్తర్వులు జారీ చేయబడినట్టు బాగ్దాద్ రేడియో ఈ రోజు రాత్రి ప్రకటించినది. జోర్డాన్‌లోని ఇరాక్ సేనల సంఖ్య సుమారు 12,000 ఉంటుందని అంచనా వేయబడినది.

లెబనాన్‌లోని బ్రిటిష్ కుటుంబాలు స్వదేశానికి తరలి వెళ్ళవలసినదిగా సలహా

బీరుట్, జూలై 14

లెబనాన్‌లోఉన్న బ్రిటిష్ వారంతా ప్రస్తుతం ఈ దేశంలో ఉన్న అనిశ్చిత పరిస్థితి దృష్ట్యా స్వదేశానికి తిరిగి వెళ్ళటం మంచిదని ఆదేశించినట్టు ఇక్కడి బ్రిటిష్ రాయబారి కార్యాలయం నేడు ప్రకటించినది.

బొంబాయి, కలకత్తాలమధ్య రైళ్ళరాక పోకలకు అవరోధం

రాయపూర్ సమీపంగా పట్టాలపై 4 అడుగుల నీరు

రాయపూర్, జూలై 15

ఇక్కడకు 15 మైళ్ల దూరంలోని నిల్వారి స్టేషన్ సమీపంగా రైలు పట్టాలపై నాలుగడుగులలోతున వరద నీరు ప్రవహిస్తున్న కారణంగా కలకత్తా నుంచి బొంబాయికి, బొంబాయి నుంచి కలకత్తాకు వెడుతున్న మెయిల్ బండ్లు టిడ్లా, రాయపూర్ స్టేషన్ల వద్ద 24 గంటల సేపు నిలిపి వేయబడినవి.

నేటి సాయంత్రం వరకు మెయిల్ బండ్లు స్టేషన్ కదలటానికి వీలు లేకపోయినది. భారీ వర్షాలు ఫలితంగా రైలు మార్గం మీదుగా నాలుగడుగుల నీరు ప్రవహిస్తున్నది.

జోర్డాన్‌లో బ్రిటిష్ పారాట్రూప్ దళాలు

బీరుట్, జూలై 15

బ్రిటిష్ పారాట్రూప్ దళాలు జోర్డాన్‌లో అడుగు పెట్టినట్టు లెబనాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు నేడు అన్నారు.

అయితే, ఈ వార్త నిజం కాదని లండన్‌లో బ్రిటిష్ అధికారులు వెంటనే ప్రకటించారు.

వెంటనే సేనల ఉపసంహరణ

భద్రతామండలిలో రష్యా తీర్మానం

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), జూలై 15

అరబ్ దేశాల అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం కలిగించుకొనడం మాని, లెబనాన్ భూభాగం నుంచి సైన్యాలను వెంటనే ఉప సంహరించు కోవాలని నేడు భద్రతా మండలిలో రష్యా ప్రతినిధి శ్రీ సోబోలోవ్ తీర్మానం ప్రతిపాదించారు.

మధ్యప్రాచ్యంలో తలెత్తిన క్లిష్ట పరిస్థితిని చర్చించటానికిగాను భద్రతా మండలి నేడు భారత కాలమానం ప్రకారం రాత్రి 8-7 గంటలకు సమావేశమైనది.

తిరుగుబాటు నాయకుని హెచ్చరిక

బీరుట్, జూలై 15

లెబనాన్‌కు అమెరికన్ విమానాలు రాక అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధమని బీరుట్ తిరుగుబాటు నాయకుడు శ్రీ సయద్ సలీమ్ నేటి రాత్రి ఇక్కడ ఇబ్బరు కాయకళ్తులా కాము ప్రతిఘటించగలమనీ, ఇంటింటా, వీధివీధిలో పోరాటాలు సాగించగలమనీ ఆయన అన్నారు. బీరుట్ విమానాశ్రయంలో అమెరికన్ యుద్ధ విమానాలు చేరిన గంటన్నరలో గుర్తు తెలిసిన కొన్ని విదేశ విమానాలు కూడా అరుదెంచాయి.

ఇరాక్ రిపబ్లిక్ పరిగణన

అరబ్ రిపబ్లిక్‌చే

లండన్, జూలై 15

ఇరాక్ రిపబ్లిక్‌ను అధ్యక్షుడు రిపబ్లిక్ గుర్తించినట్టు బాగ్దాద్‌లో అరబ్ రిపబ్లిక్ రాయబారి నేడు అధికారపూర్వకంగా విదేశాంగశాఖకు తెలియజేశారు.

కల్నల్ నాసర్ అభినందనలు

కైరో, జూలై 14

ఇరాక్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకోగల్గినందుకు త్రిసభ్యపరిపాలక సమితికి కల్నల్ నాసర్ ఒక కేబుల్ పంపి అభినందనలు తెలిపారట.

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ను గుర్తించినట్టు ఇరాక్ సర్వస్వతంత్రసమితి పంపిన లేఖకు సమాధానమిస్తూ కల్నల్ నాసర్ ఇలావ్రాశారట:

"మీ కేబుల్ నాకు అందినది. ఇరాక్ ప్రజలను నేను ప్రశంసిస్తున్నాను. అల్లా మీపై దయఉంచుగాక".

పెల్లుబుకుతున్న అరబ్ జాతీయత

ఇరాక్ తిరుగుబాటుపై నెహ్రూ వ్యాఖ్య

అలహాబాద్, జూలై 15

ఇరాక్ సైనిక విప్లవం నానాటికి పెరుగుతున్న అరబ్ జాతీయ భావాన్ని సూచిస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ ఒక బహిరంగ సభలో అన్నారు.

ఇరాక్ సంఘటనలను గురించి ఆయన ముక్తసరిగా వ్యాఖ్యానించారు ఇరాక్ వ్యవహారాలపై తాను మీ ప్రత్యేకించి వ్యాఖ్యానించ పోవడం లేదంటూ, "ఇరాక్‌లో సైనిక విప్లవం వల్ల అరబ్ జాతీయభావం నానాటికి వృద్ధి చెందుతున్నట్లు స్పష్టమౌతున్నదని" మాత్రం అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇరాక్ సంఘటనలపై వ్యాఖ్యానించడం సమంజసమని' వాకు తోచటం లేదు. అన్ని దేశాలలోనూ జాతీయ భావం పెంపొందుతున్నది. అలాగే అరబ్ జాతీయ భావం కూడా వృద్ధి చెందుతున్నది. అయితే చిక్కేమిటంటే, అగ్రరాజ్యాలు ఈ సత్యాన్ని గమనించటం లేదు. మనం వారికి సలహాలివ్వ లేము."

అలహాబాద్‌లో నెహ్రూకు ఘన స్వాగతం

క్షామప్రాంతాలలో పర్యటన ప్రారంభం

అలహాబాద్, జూలై 15

అలహాబాద్ జిల్లాలోని క్షామపీడిత ప్రాంతాలలో రెండు రోజులు పర్యటించడానికిగాను ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం విమానంలో ఢిల్లీ మంచ్ ఇక్కడికి విచ్చేశారు

కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానితోబాటు ఉన్నారు. బమ్‌రౌలి విమానాశ్రయంవద్దనమావేశమైన పెద్దఎత్తు సమూహం 'నెహ్రూ జిందాబాద్' అనే నినాదాలు చేస్తూ ప్రధానికి స్వాగతం చెప్పారు

ఢిల్లీనుంచి ప్రధానిని తీసుకొని వస్తున్న ఐ ఏ ఎఫ్ విమానం "రాజహంస' ఉదయం 9.35కు విమానాశ్రయంలో దిగింది. వేకువ జామునుంచి ప్రధానికోసం విమానాశ్రయం వద్దవేచి ఉన్న ప్రజ్ఞాండమైన జనసమూహం, ప్రధానిని కలుసుకోవాలనే ఆతురతతో పోలీసులు నిర్మించిన అడ్డంకులను ఛేదించుకొని విమానం వద్దకు నెట్టుకొని వెళ్ళారు

(మిగతా 4 వ పేజీలో)

ఇరాక్ ప్రధాని హత్యా సంఘటన స్త్రీవేషంలో ఉండగా చంపివేశారట

బీరుట్, జూలై 15

తిరుగుబాటుదార్ల చేతులలోనుంచి తప్పించుకుపోయినట్టుగా ఇంతకు ముందు ప్రకటించబడిన ఇరాక్ ప్రధాని నూరీ-అల్-సయ్యద్‌ను ప్రజలు పట్టుకొని రాళ్ళతో, కర్రలతో బాది చంపి వట్టు బాగ్‌దాద్ రేడియో ఈ రాత్రి ప్రకటించినది.

రాత్రి 8 గంటలకు చేసిన ఆ ప్రకటనలో బాగ్‌దాద్ రేడియో ఇలా అన్నది:

"సామ్రాజ్యవాదుల ఆదేశం నూరీ-అల్-సయ్యద్ మరి నిర్యాణమైపోయారు.

ప్రజలే అతన్ని-ఆయనకాన్ని-తెలివి పట్టుకొని అరెస్టు చేశారు. కఠినానికి తిరిగి దండించి చంపాలని అనుకొన్నారు. కాని తర్వాత అంతా కలసి రాళ్ళతో కొట్టి చంపేశారు. అతని మృతకళేబరం అధికారులకు అప్పగించబడినది.

నూరీని పట్టుకొన్నప్పుడు అతడు స్త్రీ వేషంలో ఉన్నాడు. అతన్ని ఆ రూపంలోనే ఉంచి ప్రజలుచంపివేశారు.

లండన్‌లో అందుకొనబడిన ప్రసారం ఈ సంఘటనకు సంబంధించి బాగ్దాద్ రేడియో కథనంలో ఇంకా ఈ వివరాలు తెలియ వచ్చినవి:

'తిరుగుబాటుదార్లుఒక ఇంటిలో దాగుకుండగా వారికిఒక స్త్రీకనిపించినది. అమె తుపాకీ పట్టుకొని కాల్పులు ప్రారంభించగా ప్రజలు తిరగబడి అమెను కాల్చి చంపివేశారు. మృతకళేబరం వద్దకు వెళ్లి చూడగా స్త్రీవేషంలోఉన్న దేశద్రోహి నూరీ శవం అది.'

తొలి వార్తలు

బీరుట్, జూలై 15

ఇరాక్ ఉక్కుమనిషిగా పరిగణింపబడే జనరల్ నూరీఅల్ సయ్యద్‌ను పట్టి ఇచ్చినవారికి 10,000 దీనారాలు (సుమారు 10 వేల స్టెర్లింగ్ పౌనులు) బహుమానమిస్తామని నిన్నటి విప్లవానికి నాయకత్వం వహించిన ఇరాక్ సైనికశాఖ ఈరోజున ప్రకటించినది.

జనరల్ నూరీసయ్యద్ హత్య జేయబడినారని నిన్న ప్రకటించబడిన విషయాలు పాఠకులకు విదితమే. కాని ఆయన తప్పించుకొని పారిపోయాడని బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించినది.

జనరల్ నూరీ దేశద్రోహి అని అంటూ ఆయనను పట్టి ఇచ్చిన వారికి బహుమానమిస్తామని నూతన ప్రధాని జనరల్ అబ్దుల్‌కరీం కాసిం ప్రకటించాడని రేడియో ప్రసారం చేసినది.

ఇరాక్ జోర్డాన్ సమాఖ్య ప్రధాని అయిన 70 సంవత్సరాల జనరల్ నూరీ" ప్రజల క్రోధాన్నుంచి తప్పించుకొని పారిపోయాడు." అని కాసిం అన్నాడు

(లండన్‌లో మాని టాల్ చేసిన మరొక బాగ్‌దాద్ రేడియో ప్రసారంలో నూరీ ఇరాక్ దేశాన్ని వదిలి వెళ్ళిపోయాడని తెలుపబడినది.)

లెబనాన్‌లోని అమెరికన్ కుటుంబాలు స్వదేశానికి తరలింపు

బీరుట్, జూలై 15

లెబనాన్ నుంచి వెంటనే వెళ్ళిపోవలసిందిగా అమెరికన్ కుటుంబాలకు ఆదేశాలు అందినవని నేడిక్కడ తెలిసినది.

లెబనాన్‌లోని అమెరికా ప్రభుత్వోద్యోగుల కుటుంబాలలో సగం ఇదివరకే లెబనాన్ వదలి వెళ్లాయి గత రెండు రోజులలో దాదాపు 80 అమెరికన్ కుటుంబాలు వెంటనే దేశం వదలి వెళ్ళటానికి సంసిద్ధత తెలియజేసినవి.

పశ్చిమ రాయబారులకు రష్యా క్రొత్తలేఖ

శిఖరాగ్ర సమావేశాన్ని గూర్చిఖాదు

మాస్కో, జూలై 15

మాస్కోలోని బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా రాయబారులకు సోవియట్ విదేశాంగ మంత్రిత్వశాఖ ఈరోజున ఒక క్రొత్త లేఖనుఅందజేసినది. లేఖలోని విషయాలు ఏమిటో తెలియవు కాని అది శిఖరాగ్ర సమావేశానికి సంబంధించినదిగాదనిమట్టుకుభావించబడుతున్నది

ప్రభుత్వ పరిశ్రమల్లోని సిబ్బందికి హెచ్చు జీతాలు

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, జూలై 15

ప్రభుత్వ పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలో పని చేసే ఉద్యోగుల జీతభత్యాలను కొంతవరకు పెంచటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినది.

అయితే, ఈ జీతభత్యాలు ఎంతవరకు హెచ్చించటానికి నిర్ణయించారో తెలియదు.

పబ్లిక్, ప్రైవేట్‌రంగాల పారిశ్రామిక సంస్థలలోను, విద్యుచ్ఛక్తిశాఖ వాటర్ వర్క్సు, పబ్లిక్ వర్క్సు వాటి ప్రభుత్వశాఖలలోను పనిచేసే ఉద్యోగుల స్థితిగతులను పరిశీలించటానికి పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన ఇద్దరు సభ్యుల సంఘం నివేదికను పరిశీలించి మీదట రాష్ట్ర ప్రభుత్వం పై నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

వేతనాలను హెచ్చించాలన్న ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం, ఆంధ్ర,తెలంగాణా ప్రాంతాలలోని ప్రభుత్వ పారిశ్రామిక వాణిజ్య సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు వర్తిస్తుంది.

పబ్లిక్ రంగంలోని సంస్థలలో పనిచేసే ఉద్యోగుల జీతభత్యాలు కనీసమొత్తం 60 రూపాయలు, ప్రైవేట్ రంగంలోని సంస్థలలో పనిచేసే ఉద్యోగుల జీతభత్యాల కనీసమొత్తం 65 రూపాయలు ఉండాలని పై సంఘం, సిఫార్సుచేసినట్టు తెలుస్తున్నది. ప్రస్తుత అధికజీతవ్యయం దృష్ట్యా జీతభత్యాల మొత్తం 70 రూపాయలుగా నిర్ణయించాలని కూడా సంఘం సూచించినట్టు తెలుస్తున్నది.

కల్వకుర్తికి కూడా మెదడువాపు జ్వరం వ్యాప్తి

హైదరాబాద్, జూలై 15

ఎన్‌కెఫాలిటిస్ (మెదడు వాపు)తో బాధపడుతున్న ఒకమూడుసంవత్సరాల అమ్మాయి కల్వకుర్తిలో భారత్‌సర్వింగ్ హోంఅండ్ క్లినిక్‌లో ప్రవేశపెట్టబడింది. వ్యాధి నయమవుతున్నట్టుతెలుస్తున్నది.

సికిందరాబాద్ నగర వీధులలో రిక్షా డ్రైవర్ల ఉరేగింపు

హైదరాబాద్, జూలై 15

ఏ ఎస్.టి.యు సి అనుబంధ సంస్థ రిక్షా డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు, అసెంబ్లీ సభ్యుడు అయిన శ్రీ జి. వెంకటస్వామి నాయకత్వాన 200 రిక్షాలతో రిక్షా డ్రైవర్ల ఉరేగింపు నేడు సూత్రప్రాయంగా సికింద్రాబాద్ నగరంలో ప్రవేశించినది.

రిక్షాల ప్రవేశానికి అనుమతి లేని సికిందరాబాద్ నగర వీధులలో ఈ ఉరేగింపు ప్రశాంతంగా సాగినది. ఉరేగింపు పొడుగునా రిక్షాడ్రైవర్లు నినాదాలు చేశారు. అవాంఛనీయ సంఘటనలేవీ జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

సికింద్రాబాద్‌లో రిక్షాలు నడపటానికి అనుమతిలభించిన విజయోత్సాహదివ్వెనంగా ఈ ఉరేగింపు జరిగినదని శ్రీ వెంకటస్వామి అన్నారు.

సికింద్రాబాద్‌లో రిక్షాలు నడిచే విషయమై అధికారులు తుది చర్యలు గైకొనేవరకు రిక్షాలు అక్కడికి ప్రవేశించరాదని ఆయన రిక్షా డ్రైవర్లకు హెచ్చరించారు, పోటీ సంఘం చర్యల ఫలితంగా నిన్న కాంట్రాక్టర్ వద్ద గలాటా జరిగినందుకు ఆయన విచారం వెల్లడించారు.

సికింద్రాబాద్‌లో రిక్షాలు నడపటానికి సూత్రప్రాయంగా అనుమతించినందుకు మాజీమేయరు, అసెంబ్లీ సభ్యుడు అయిన శ్రీ బి. వి. గురుమూర్తి అధికారులను అభినందించారు.

అంబర్ చరఖా ద్వారా ఆదాయాభివృద్ధి

గృహిణులకు రాష్ట్రపతి సలహా

హైదరాబాద్, జూలై 15

గృహిణులు తీరిక సమయంలో నూలు వడకడం ద్వారా తమ కుటుంబ ఆదాయాన్ని సులభంగా వృద్ధిచేసుకొనవచ్చునని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడక్కడ అన్నారు

అంబర్ చరఖా కేంద్రంలో శిక్షణ పొందుతున్న శిక్షకులను నద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు

అంబర్ చరఖా కేంద్రంలో 50 మంది స్త్రీలు శిక్షణ పొందుతున్నారు.

సాధారణ చరఖా కంటె, అంబర్ చరఖా ఎంతో ఎక్కువ నూలు ఉత్పత్తి చేయగలదనీ, అందువల్ల సాధారణ చరఖా ఉపయోగించేవారికన్న అంబర్ చరఖా ఉపయోగించేవారు ఎక్కువ సంపాదించవచ్చునని రాష్ట్రపతి అన్నారు,

హైదరాబాద్ నగరంలో అంబర్ చరఖాకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నదని రాష్ట్రపతి అన్నారు. స్త్రీలు అంబర్ చరఖా ఉపయోగించటం నేర్చుకొని, తీరిక సమయంలో దానిని ఉపయోగించి తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనవచ్చునని ఆయన అన్నారు.

అంబర్ చరఖా కేంద్రాన్ని సందర్శించి తానెవరికీ మేలు చేయటం లేదని, అక్కడ ఏమి జరుగుతున్నదీ స్వయంగా తెలుసుకొనటానికే తానక్కడకు రావటం సంభవించినదనీ ఆయనఅన్నారు. శిక్షకులకు విజయం లభించాలని ఆయన ఆశాంక్షించారు,

నూలు వడకడంలో ప్రథమ బహుమతిని పొందిన శ్రీమతి ఫాతిమా బీగారికి ఆయన బహుమతి నందజేశారు. ప్రతి శిక్షకురాలు సంవత్సరంలో 1750 కండెల నూలు వడక వలసి ఉండగా ఆమె పది నెలలలో 8 వేల కండెల నూలు వడికినది.

స్వామిరామానంద తీర్థ రాష్ట్రపతికి స్వాగత వాక్యాలు పలుకుతూ, హైదరాబాద్‌లోని ఖాదీ సమితి ఎంతో కాలంనుంచి ఉపయోగకరమైన కృషి నిర్వహిస్తున్న దన్నారు,

ఇరాక్ రిపబ్లిక్ పరిగణన

అరబ్ రిపబ్లిక్‌చే

లండన్, జూలై 15

ఇరాక్ రిపబ్లిక్‌ను అరబ్ రిపబ్లిక్ గుర్తించినట్టు బాగ్దాద్‌లో అరబ్ రిపబ్లిక్ రాయబారి నేడు అధికారపూర్వకంగా విదేశాంగశాఖకు తెలియజేశారు.

కల్నల్ నాసర్ అభినందనలు

కైరో, జూలై 14

ఇరాక్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకోగల్గినందుకు త్రిసభ్యపరిపాలక సమితికి కల్నల్ నాసర్ ఒక కేబుల్ పంపి అభినందనలు తెలిపారట.

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ను గుర్తించినట్టు ఇరాక్ సర్వస్వతంత్రసమితి పంపిన లేఖకు సమాధానమిస్తూ కల్నల్ నాసర్ ఇలావ్రాశారట:

"మీ కేబుల్ నాకు అందినది. ఇరాక్ ప్రజలను నేను ప్రశంసిస్తున్నాను. అల్లా మీపై దయఉంచుగాక".

'నాటో' ప్రత్యేక సమావేశం

పారిస్, జూలై 15

మధ్యప్రాచ్య పరిస్థితిపై చర్చ జరపటానికిగాను 'నాటో' కౌన్సిల్ నేడు ఒక ప్రత్యేక సమావేశాన్ని జరిపినది.

వరంగల్ జిల్లాలో 103 చెరువులకు గండ్లు

వరంగల్, జూలై 15

గత 15 రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా వరంగల్ జిల్లాలో 103 చెరువులకు గండ్లు పడినవని ఇక్కడ పి. డబ్ల్యు. డి, సూపరింటెండింగ్ కార్యాలయానికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ వర్షాకాలంలో వరంగల్ జిల్లాలో 17 అంగుళాల వర్షం కురిసినది దాదాపు చెరువులన్నీ నిండిపోయినవి వర్షాలు ఆలస్యంగా కురిసిన కారణంగా ఈ సంవత్సరం వ్యవసాయ కార్యకలాపాలు ఆలస్యంగా ప్రారంభమైనవి.

విళంబినామ సంవత్సరం

బుధవారం, జూలై 16, 1958
ఆషాఢ అమావాస్య
అమావాస్య రా॥ 12-1
పునర్వసు పూర్తి
వర్జ్యం సా॥ 5-46 మొ॥ 7-24

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు

సంపాదక వర్గం	4808
మేనేజ్‌మెంట్	4950

బుధవారం, జూలై 16, 1958

ఇరాక్‌లో విప్లవం-1

ఇరాక్‌లో విప్లవశక్తులు విజృంభించి, పశ్చిమ రాజ్యాలకు అనుకూలుడైన సైసల్ రాజును పడగొట్టి, సర్వ స్వతంత్ర ప్రభుత్వాన్ని నెలకొల్పటం అరబ్ జాతీయ శక్తులకు, అరబ్ జాతీయతకు చిహ్నంగా ఉన్న అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాసర్‌కు మరొక ఘన విజయమని నిస్సందేహంగా చెప్పవచ్చును. అయితే చరిత్రాత్మకమని చెప్పదగిన ఈ సంఘటన ఎట్టి పరిణామాలకు దారి తీయనున్నదో ఇప్పట్లో చెప్పటం కష్టం.

పశ్చిమ ఆసియాలో పశ్చిమ రాజ్యాలవారి యుద్ధతంత్రంలో 47 లక్షల జనాభాగల ఇరాక్‌కు ఒక విధమైన కీలక స్థానమున్నది. పశ్చిమ రాజ్యాలవారు పశ్చిమ ఆసియా నిమిత్తం ఏర్పాటు చేసిన రక్షణ ఒడంబడిక ఇరాక్ రాజధాని అయిన బాగ్దాద్ లోనే జరిగినది. అరబ్ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకిస్తున్నందువల్ల నామ మాత్రావశిష్టంగా ఉన్న బాగ్దాద్ రక్షణ ఒడంబడికను నిలబెట్టి, తద్వారా పశ్చిమ ఆసియాలో ప్రాబల్యాన్ని వృద్ధి చేసుకొనటానికి పశ్చిమ రాజ్యాలవారు ఇరాక్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నారన్నది స్పష్టం.

ఒక వైపున పశ్చిమ రాజ్యాలవారు పశ్చిమ ఆసియాలో తమ ప్రాబల్యాన్ని వృద్ధి చేసుకొనటానికి ప్రయత్నిస్తూ ఉంటే, మరొక వైపున ఈజిప్ట్ విప్లవ నాయకుడైన కర్నల్ నాసర్ పశ్చిమ ఆసియాలో పాశ్చాత్యులకు నిలువ నీడ లేకుండా చేయటానికి కంకణం కట్టుకున్నాడు. స్వార్థ రహితంగా, చిత్తశుద్ధితో, అకుంఠిత దీక్షతో అతి హీనస్థితిలో ఉన్న సామాన్య ప్రజలను సముద్ధరించటానికి కృషి చేసే నిష్కల్మష ప్రజా నాయకుడుగా కర్నల్ నాసర్ ప్రజల ఆదరాభిమానాలను పాత్రుడైనాడు. సూయజ్ కాలువను విజయవంతంగా జాతీయం చేయటంతో అరబ్ ప్రపంచంలో అతని కీర్తి ప్రతిష్ఠలు వెయ్యిరెట్లు పెరిగినవి. స్వతంత్ర వంతులయిన అరబ్ ప్రజలకు నాసర్ ఈ నాడు ఒక ఆశా జ్యోతిగా, మోక్ష ప్రదాతగా, అవతార మూర్తిగా కనిపిస్తున్నాడనటంలో సందేహం లేదు. క్రమ క్రమంగా అరబ్ దేశాలలో జాతీయ శక్తులు విజృంభిస్తున్నవి. అగ్ర రాజ్య కూటాల వివాదాలతో వారికి నిమిత్తంలేదు వారు కోరేది జాతీయ స్వాతంత్ర్యం. ఇదీగాక, అరబ్ ప్రజలంతా ఏకమవ్వాలన్నది వారి చిరకాల వాంఛ. ఈ జాతీయ శక్తులకు ప్రతిబింబం కర్నల్ నాసర్. చిరకాలంగా అరబ్ ప్రజలు కలలు కంటున్న సమైక్యతను సాధించటంలో కూడా కర్నల్ నాసర్ ఇప్పటికే కొంత విజయాన్ని సాధించాడు. సిరియా ఈజిప్టులో చేరగా ఇటీవలఐక్య అరబ్ రిపబ్లిక్ అవతరించినది. పశ్చిమ రాజ్యాల వారి దోపిడీ విధానాన్ని ఎదుర్కొనటానికిగాను అంతర్జాతీయ వ్యవహారాలలో తటస్థంగా ఉంటూ, అరబ్ ప్రజలు సమైక్యతను సాధించు కోవాలని నాసర్ పూరించిన శంఖారావం అరబ్ ప్రజలలో నూతనోత్సాహాన్ని రేకెత్తించినది. దీని పరిణామమే లెబనాన్‌లో పశ్చిమ రాజ్యాలను బలపరుస్తున్న లెబనాన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల వారు లేవదీసిన తిరుగుబాటు. ఇప్పుడు ఇరాక్ ప్రభుత్వానికి కూడా ఇదే గతి పట్టినది.

జాతీయ భాషలలో ఒకటిగా ఉర్దూ పరిగణన

కేంద్ర హోంశాఖ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 14

అధికార రీత్యాను, రాజ్యాంగ రీత్యాను ఉర్దూ భారత జాతీయ భాషలలో ఒకటిగా పరిగణింపబడినదని, తక్కిన జాతీయ భాషలకు వర్తించే నిబంధనావళి ఉర్దూకు కూడా వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వ హోంశాఖ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

ఇతర కారణాల మాట ఎలా ఉన్నప్పటికీ, సాహిత్య ప్రపంచంలో ఒక ప్రత్యేక హోదా, ఘనత్వం కలిగిన భాషగా ఉర్దూను ప్రోత్సహించవలసి ఉన్నదని పై ప్రకటనలో హోంశాఖ విజ్ఞప్తి చేసినది.

ఉర్దూ బాగా ప్రచారంలో ఉన్న ప్రాంతాలలో ఈ కింది సౌకర్యాలు కల్పించ బడాలని హోంశాఖ నిర్దేశించినది.

1. ఉర్దూ మాతృభాషగా గల పిల్లలకు ప్రాథమిక స్థాయిలో ఉర్దూలో విద్యాబోధనకు, ఉర్దూలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి.

2. ఉర్దూలో బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటానికి ఉర్దూలో పాఠ్య పుస్తకాల ప్రచురణకు ఏర్పాట్లు చేయాలి.

3. సెకండరీ స్థాయిలో కూడా ఉర్దూలో విద్యా బోధనకు ఏర్పాట్లు చేయాలి

4 ఆఫీసుల్లోను, కోర్టులోను ఇతర భాషలలో తర్జుమాచేసి ఇవ్వాలని నిర్బంధించ కుండా ఉర్దూలో కూడా దరఖాస్తులను, తదితరమైన వాటిని స్వీకరించాలి

5. ముఖ్యమైన శాసనాలను, నిబంధనావళిని ఉర్దూలో తర్జుమాచేసి జారీ చేయాలి,

---

కుటుంబ నియంత్రణలో శిక్షణ కోర్సులు

న్యూఢిల్లీ, జూలై 14

వైద్యులు, ప్రజారోగ్య నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, సాంఘిక కార్యకర్తలకు కుటుంబ నియంత్రణ విధానంలో రెండు నెలల శిక్షణ బొంబాయిలోని కుటుంబ నియంత్రణ, పరిశోధనల కేంద్రంలో 1958 ఆగస్టు 27వ తేదీన ప్రారంభమౌతుంది. ఇది రెండవ శిక్షణ కోర్సు. మొదటి కోర్సు ఇప్పుడు జరుగుతున్నది. మూడవది 1958 డిసెంబరు 8వ తేదీన, నాల్గవది 1959 ఫిబ్రవరి 25వ తేదీన ప్రారంభం కాగలవు. ఆంగ్ల వైద్యం ప్రాక్టీసు చేస్తున్న రిజిస్టర్డు ప్రాక్టీషనర్లు. అర్హత పొందిన నర్సులు, సాంకేతిక విజ్ఞానంలో పరిగణన పొందిన విశ్వవిద్యాలయం యొక్క డిగ్రీగాని, డిప్లొమా గాని వున్న సాంఘిక కార్యకర్తలు యీ శిక్షణ పొందవచ్చును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పంపబడిన అభ్యర్థులు శిక్షణ తర్వాత మూడు సంవత్సరాలు వారి క్రింద పని చేయాలి,

శిక్షణ పొందే వారికి వైద్య ఉద్యోగులకు నెలకు 150 రూపాయలు, సాంఘిక కార్యకర్తలకు, నర్సులకు నెలకు 100 రూపాయలు, ఆరోగ్య కార్యకర్తలకు నెలకు 75 రూపాయల చొప్పున భారత ప్రభుత్వం స్టయిఫండు యివ్వగలదు,

రాజధాని నుంచి రాష్ట్రం అంతటికీ విజ్ఞాన, వినోద కార్యక్రమాల ప్రసారం

శక్తివంతమైన షార్ట్‌వేవ్ యంత్రానికి నేడే రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్ రేడియో కేంద్రం చరిత్రలో మరొక నూతనాధ్యాయం

ఆలిండియా రేడియో హైదరాబాదు కేంద్రంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ షార్ట్ వేవ్ ప్రసార యంత్రానికి ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా హైదరాబాదు రేడియో కేంద్రం పుట్టు పూర్వోత్తరాలను వివరించే ఈ వ్యాసాన్ని "ఆంధ్రజనత" పాఠకులు ఆసక్తితో చదువగలరని ఆశిస్తున్నాం.

—సంపాదకుడు.

హైదరాబాదులో మొట్టమొదటి సారిగా 1939 వ సంవత్సరంలో ప్రసార సౌకర్యాలు ఏర్పాటయ్యాయి ప్రైవేటు యాజమాన్యంలో ప్రయోగాత్మకంగా వాటిని యేర్పాటు చేశారు. మహా మనస్క వహించిన నైజాం ప్రభుత్వంలో సైర్ లెస్ శాఖ నిమంత్రణాధికారిగా పనిచేసిన శ్రీ సయ్యద్ మహబూబ్ అలీ ఉత్సాహవంతులైన నిపుణుల బృందం సహాయంతో ప్రయోగాత్మకంగా ఆ ప్రసార యంత్రం నిర్మించారు. 25 వాట్ల శక్తిగల ఈయంత్రం ఒక వెయ్యి నూటయాభయ్ కిలోసైకిల్సు పైన పనిచేసేది. విజ్ఞానాన్ని, సంస్కృతిని ప్రచారం చేయడంలో రేడియోకుగల ప్రాధాన్యాన్ని గుర్తించి, హైదరాబాదు రాష్ట్రంలో ప్రసార సౌకర్యాలు యేర్పాటుచేసి అభివృద్ధి పరచేందుకై ఒక సంస్థను యేర్పాటు చేయవలసిందిగా నైజాముకోరారు. "గగనవాణి" అనే పేరుతో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తూ వచ్చిన కేంద్రాన్ని 1935 వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనంచేసుకుని, "దక్కన్ రేడియో" అని అదరిమిలా నామకరణం చేసింది. 1950వ సంవత్సరంలో దీనిని ఆల్ ఇండియా రేడియోలో భాగంగా కలిపారు. 1950 వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన ఆల్ ఇండియా రేడియోలో దీనిని సంలీనం చేసినప్పటినుంచీ, రెండు ముఖ్యమయిన మార్పులుజరిగాయి. అప్పట్లో ఆ కేంద్రం స్వతంత్రంగా నిర్వహిస్తూ ఉన్న వార్తా ప్రసారాన్ని రద్దు చేయడం మొట్టమొదటి మార్పు.

ఇక రెండవది రేడియో లైసెన్సులు ఇచ్చే నిబంధనలను రాష్ట్రంలోకూడా ప్రవేశపెట్టడం.

ఆకాశవాణి హైదరాబాదు కార్యాలయాలూ, స్టూడియోలూ ఇప్పుడు పబ్లిక్ గార్డెన్సుకు ఎదురుగుండాఉన్న రాక్‌లాండ్స్ భవనంలో పని చేస్తున్నాయి ప్రత్యేక సందర్భాలలో ఆహ్వానితులయిన ప్రేక్షకుల సమక్షంలో బహిరంగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకువీలుగా ఈ నూతనభవనం ముందుభాగంలో విశాలమయన మైదానంఉంది.

ప్రసారయంత్రం

8/5 కిలోవాట్ల శక్తిగల మార్కొనీ మీడియంవేవ్ ప్రసారయంత్రం ఒకటి 1939 వ సంవత్సరంలో నెలకొల్పబడినది. 1957 వ సంవత్సరంలో దీనిస్థానే ఐదుకిలోవాట్ల శక్తిగల మార్కొనీ ప్రసారయంత్రం మరొకటి నెలకొల్పారు. ప్రస్తుతం పనిచేస్తూన్న మీడియం వేవ్ ప్రసారయంత్రం ఇంకా పటిష్టంగా, ఇంకా ఎక్కువదూరం కార్యక్రమాలు ప్రసారం చేయగలదు.

కొత్త షార్టువేవ్‌యంత్రం

జూలై 16వ తేదీ సాయంత్రం నుంచీ పనిచేయడం ప్రారంభించే షార్టువేవ్ ప్రసారయంత్రం కొలంబోపథకం మేరకు ఆస్ట్రేలియా ప్రభుత్వంచేసే సహాయం కింద మనం సంపాదించిన ప్రాసారయంత్రాలలో ఐదవది. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలకింద మన దేశంలో ప్రసారసౌకర్యాలు అభివృద్ధి పరచేందుకు తలపెట్టిన అనేక ప్రాజెక్టులకు అవసరమైన సాధనసామగ్రిని ఆస్ట్రేలియానుంచి తెప్పించుకునేందుకు కొలంబో ప్రణాళికను అల్ ఇండియా రేడియోవారు వినియోగించుకుంటున్నారు. సుమారు 1,04,00,000 రూపాయలు నిలువగల యంత్రసామగ్రికి ఈ పథకంకింద జీరం ఇచ్చారు. దీనిలో ఎక్కువ భాగం ఇదివరకే చేరింది. ఈ పథకం కింద ఆస్ట్రేలియానుంచి పొందిన ముఖ్యమయిన యంత్రాలు ఏమిటంటే 20 కిలోవాట్ల మీడియం వేవ్ ప్రసారయంత్రాలూ, 20 కిలోవాట్లూ, పదికిలోవాట్లూ షార్ట్ వేవ్ ప్రసారయంత్రాలూ, కలకత్తా, మద్రాసు, అహమ్మదాబాద్, గౌహతి కేంద్రాలకి ఇంకా ఇతర కేంద్రాలకి అవసరమయిన స్టూడియో పరికరాలూ ఆల్ ఇండియా రేడియో పరిశోధనా విభాగానికి అవసరమయిన సామగ్రి, దేశంలోని వేర్వేరు రికార్డింగ్ నెలవులకి. అవసరమయిన పరికరాలూ, ఈ పథకంక్రింద సేకరించారు. ఆస్ట్రేలియానుంచి తెప్పించిన పది కిలోవాట్ల షార్ట్‌వేవ్ ప్రసారయంత్రాలు నాలుగు ఆల్ ఇండియా రేడియో ఇంజనీర్లు ఇదివరకే నెలకొల్పారు. అవి ఇదివరకే పనిచేయటం ప్రారంభించాయి. వీటిలో మొట్టమొదటిదానిని ఢిల్లీలో 1957వ సంవత్సరం మార్చి 31వ తేదీన ప్రారంభించారు. గౌహతిలో మరొక రెండు నెలకొల్పారు. లక్నోలో ఏర్పాటుచేసిన నాలుగవ యంత్రం ఈ సంవత్సరం మార్చి 15వ తేదీనుంచి పనిచేయడం ప్రారంభించింది.

హైదరాబాదులో ప్రస్తుతం పనిచేస్తూన్న ఐదు కిలోవాట్ల మీడియం వేవ్ ప్రసార యంత్రంతోపాటు, ఇప్పుడు కొత్తగా నెలకొల్పుతూన్న పది కిలోవాట్ల షార్ట్‌వేవ్ ప్రసారయంత్రంకూడా, అదే భవనంలో పని చేస్తుంది. ఈ కొత్త యంత్రం పనిచేసే విధానంలోనూ, నడవడంలోనూకూడా అధునికమయిన సౌకర్యాలున్నవి. వాల్వులన్నీ వాయు ప్రసారం వల్ల చల్లబరచేందుకు వీలుంది. ఈ యంత్రంలో మరొక కొత్త విశేషం ఏమిటంటే, మార్చేందుకు వీలయిన "వ్యాక్యూమ్ కండెన్సర్లు" ఉపయోగించడం, ఇందువల్ల తక్కువస్థలం ఆక్రమించడమే కాకుండా యంత్రం ఇబ్బందులు పెట్టకుండా పని చేసేందుకు అవకాశం ఉంది, ఇదే శక్తిగలిగి, మిగతాచోట్ల తయారయ్యే యంత్రాలకంటే, ఇది బాగా తేలికగానూ, ఇమిడికగానూ ఉంది. వేగంగా ధ్వనితరంగాలు మార్చుకునేందుకూ, సులభంగా నిర్వహించేందుకు కూడా సౌకర్యాలున్నవి ఋతువుల మార్పులకి అనుగుణంగా కొత్తరకం ఏరియల్ అమర్చారు. ఈ కొత్త యంత్రంవల్ల హైదరాబాదుకి, సుమారు 600 మైళ్ళ దూరం వరకూ గూడా ఇక్కడి కార్యక్రమాలు వినిపిస్తాయి, ఆంధ్రప్రదేశంలోనే కాకుండా ఇంకా బయటికి కూడా ఇవి వినిపిస్తాయి, ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తూ ఉన్న ఐదు కిలోవాట్ల మీడియం వేవ్ యంత్రంనించి ప్రసారమయ్యే కార్యక్రమాలతో పాటు ఈ కొత్త యంత్రం నుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలు కూడా జతపడడంతో, రాష్ట్రంలోనే ప్రసార సౌకర్యాలు వృద్ధిచెందగలవు,

1953 సంవత్సరంలో ప్రసారమయిన కొన్ని ముఖ్యమయిన కార్యక్రమాలు:

శ్రవ్య నాటికల రచనను ప్రోత్సహించే వుద్దేశ్యంతో ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంవారు ఈ యేడు నాటక గోష్ఠి ఒకటి ఏర్పాటు చేశారు. దేశంలోని భాషలు అన్నిటిలోనూగల ముఖ్యమైన నాటకాలు అనేకం అయా ప్రాంతీయ భాషలలోనికి తర్జుమాచేసి దేశంలోని వివిధ కేంద్రాల ద్వారా ప్రసారం చేశారు. ఈ ఏడాది జరిగిన రేడియో వారోత్సవ కార్యక్రమాలలో ఒక విశేషం, అంతర్విశ్వవిద్యాలయాల విద్యార్థి బృందాల చర్చలు, ఏర్పాటు చేయడం వేర్వేరు ప్రాంతీయ భాషలలోనూ, ఇంగ్లీషులోనూ, కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు, ఇంతేగాక ఆల్ ఇండియా రేడియో వారు విశ్వ విద్యాలయాల విద్యార్థులకి, నాటక రచనలో పోటీ యేర్పాటుచేశారు, దీనిలో బహుమతులు పొందిన తెలుగు నాటకాలను వచ్చే నెలలో ప్రసారం చేస్తాం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు బహుమతులు పంచిపెడతారు

హైదరాబాదులో నగర పాలక సంఘాధ్యక్షుల అఖిల భారత మహాసభ జరిగినప్పుడు 'నగర చిత్రణ' అనే అంశంపైన ఈ కేంద్రంలో, ఒక చర్చా సమ్మేళనం ఏర్పాటుచేయటం జరిగినది

వార్తా వాహిని

సాంస్కృతిక, జాతీయాభ్యుదయ రంగాలలో ముఖ్యమయిన అనేక సంఘటనలు పొందుపరుస్తూ రేడియో వార్తావాహిని ప్రసారం చేయడం జరుగుతోంది. ఎక్కువ ప్రాముఖ్యంగల సంఘటనలు సమగ్రంగా చిత్రించే నిమిత్తం వార్తావాహిని ప్రత్యేక ప్రసారాలు కూడా, ఏర్పాటవుతున్నయ్. ఈ సెల పడవ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో, ఇటువంటి ప్రత్యేక వార్తావాహిని ప్రసారం చేయటం జరిగినది

గ్రామస్థులూ, మహిళలూ మొదలయిన ప్రత్యేక శ్రోతలకు, హైదరాబాదు నగరంలోనూ, పరిసరాలలోనూ జరిగిన ముఖ్యమయిన సంఘటనలనుగురించి శబ్ద చిత్రణ చేస్తూ రేడియో నివేదికలు కూడా ప్రసారం చేయబడినవి. రేడియో వార్తా వాహినుల వల్ల ప్రజలు ఎక్కువ అభిమానం చూపుతున్నందువల్ల వీటిని తరుచుగా ప్రసారం చేసేందుకు యేర్పాట్లు జరుగుతున్నవి.

పాఠశాలలకు

ఆకాశవాణినుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలలో పాఠశాలలకి ప్రత్యేక ప్రసారాలు ఒక విశేషం. ఈ కార్యక్రమాలు జయప్రదమై ఉపయోగకరంగా పరిణమించడం అన్నది వీటిని వినియోగించే ఉపాధ్యాయులపైన ఆధారపడి ఉంది. పాఠశాలలలోని తరగతులలో బోధించే విజ్ఞానానికి అనుబంధంగానే ఇవి ఏర్పాటయ్యాయి గాని వాటిని రద్దు చేసేందుకు కాదు. ఆకాశవాణినుంచి ప్రసారమయ్యే పాఠశాలా ప్రసార కార్యక్రమాలకి, పాఠశాలలలో బోధించే కార్యక్రమానికి సమన్వయం కుదిర్చే ఉద్దేశ్యంతో, ఆంధ్రప్రదేశంలోని అనేక విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులూ, పాఠశాల ప్రసార కార్యక్రమాలు నిర్వహించే ఉద్యోగుల పరస్పర ప్రయోజనం కోసం, ఈ కేంద్రంలో ఈ మధ్యనే ఉపన్యాసాలూ, వేర్వేరు యంత్రాల ప్రదర్శనమూ ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాలలకు ప్రసారం చేసే కార్యక్రమాలు రెండురకాలు: ఒకటి ఉన్నత పాఠశాలలకి; దీనిని మధ్యాహ్నం 2-20 గంటల నుంచి 2-50 వరకూ ప్రసారం చేస్తారు. రెండవది మాధ్యమిక పాఠశాలలకి, దీనిని మూడు గంటలమంచి మూడున్నర గంటలదాకా ప్రసారం చేయడం జరుగుతుంది. కని, అదివారాలు తప్ప మిగతా అన్ని రోజులూ ఈ కార్యక్రమాలు ప్రసారమవుతాయి. 405.4, 35.71, 211.8, 31.28, మీటర్లపైన. అంటేవిజయవాడ,మద్రాసు, హైదరాబాదుకేంద్రాలనించి ఈకార్యక్రమాలన్నిటినీ వినవచ్చు. హైదరాబాదుకేంద్రం వారు మాత్రం ఉర్దూభాషలోకూడా ఈ కార్యక్రమాలు ప్రసారం చేస్తారు హయ్యర్ సెకండరీ పాఠశాలలకు, సోమ, మంగళ, బుధవారాలలో మధ్యాహ్నం మూడుగంటల నలభై అయిదునిమిషాలనించిన్నీ, లోయర్ సెకండరీ పాఠశాలలకి గురు, శుక్ర వారా

(మిగతా 8 వ పేజీలో)

నిలయ విద్యాంసుల వాద్యగోష్ఠి

నగరంలో బస్సు సౌకర్యాల హెచ్చింపు

రాజబహాదుర్ గౌడ్ విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 14

నగరంలోని బస్సు రవాణా సర్వీసుపై ఫిర్యాదులు విపరీతంగా పెరిగిపోయినవనీ, రవాణా అవసరాలకు తగినట్లుగా బస్సుల సంఖ్య పెరగలేదనీ పైగా తగ్గినవనీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రాజబహాదుర్ గౌడు గారు ఒక ప్రకటనలో అంటున్నారు.

నగరంలోని బస్సు సర్వీసుల పరిస్థితిని వివరిస్తూ ఆయన ఇంకా ఇలా అంటున్నారు : "బస్సుస్టాండులవద్ద రాలాకాలం పడిఉంటేనేగాని బస్సులు దొరకవనే విషయం అందరికీ అనుభవసిద్ధమే. ముషీరాబాద్ రూట్‌లో ఈ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. బస్సులన్నీ ఎక్కవలసిన వారికంటె ఎక్కువ మందిని తీసుకొనిపోతున్నవి. విండ్ స్క్రీన్లు లేకపోవడంవల్ల వాన కురిసినప్పుడు బస్సులు ఆగిపోవలసివస్తున్నవి. కార్యక్రమ పట్టికను అనుసరించి నడవవలసిన బస్సుసర్వీసులను తరచుగా రద్దుచేస్తూ ఉండడంవల్ల బస్సులు నడవవలసినన్ని తడవలు నడవకపోవడం లేదు కప్పులనుండి నీరు కారి పైనపడడం అందరికీ అనుభవమే" అని గౌడు గారు అంటున్నారు.

ముందుభాగంలో తలుపులు ఉన్న బస్సులను ప్రవేశపెట్టగూడదనీ, ముందర ఉన్న తలుపులలోనుంచి ఎవరైనా కిందపడితే ఆతడు వెనుక చక్రాల కింద పడడం నిశ్చయమని ఆయన అంటున్నారు ఇట్టి బస్సులు అనేక ప్రమాదాలకు గురియైనవనీ, మరణాలు కూడా కొన్ని సంభవించాయనీ డాక్టర్ గౌడు అంటున్నారు.

ఐసెన్ హోవర్‌తో లెబనీస్ విదేశాంగ మంత్రి చర్చలు

ఐక్యరాజ్యసమితి, జూలై 14

లెబనీస్ విదేశాంగమంత్రి శ్రీ ఛార్లెస్ మలిక్ ఇరాక్‌లో ఇటీవల వీర్పడిన పరిస్థితిపై సంప్రదింపులకుగాను నేడుఅట్లాంటాగా వాషింగ్‌టన్ వెళ్ళారు:

శ్రీమలిక్ భద్రతామండలిలో ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా శాము చేసిన ఫిర్యాదుపై వాదించడానికి ఇక్కడికివచ్చారు, ఆయన నేడో రేపో వీరుట్‌కు తిరిగి వెళ్ళిపోతారని తెలుస్తున్నది.

బొంబాయి, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ఋణాలు

మొదటిరోజునే నిర్ణీత మొత్తాలు లభ్యమైనందున సేకరణ నిలిపివేత

బొంబాయి, జూలై 15

1970 లో తిరిగి చెల్లించే 4.25 శాతం బొంబాయి రాష్ట్ర అభివృద్ధి ఋణం, మద్రాసు రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1971 సంవత్సరంలో చెల్లించే 4.25 శాతం బొంబాయి ప్రభుత్వ అభివృద్ధి ఋణం రెండూకూడామూసివేయబడినవని రిజర్వ్‌బ్యాంకు ఈరోజున ప్రకటించినది. ఈ ఋణాలలోమన అనుకున్న దానికంటె ఎక్కువ మొత్తాలు వసూలు అయినవట.

జైపూర్‌లో తిరిగి బాష్పవాయు ప్రయోగం

జైపూర్, జూలై 14

జైపూర్‌లో ఈ రోజున 144వ సెక్షనును ధిక్కరించి, దౌర్జన్యానికి పూనుకొన్న ప్రజలను చెదరగొట్టడానికి గాను పోలీసులు 20 బాష్పవాయు షెల్స్, మరో 20 వాటురకపు చేతి బాంబులు ప్రయోగించారు,

రాజస్థాన్ సచివాలయం ముందున్న చౌక్‌వద్ద పోలీసులను తోసుకొని ముందుకు వెళ్ళే ప్రయత్నంలో ప్రజలు పోలీసువారిపై రాళ్ళు రువ్వడానికి పూనుకోగా పరిస్థితి విషమించినది.

తర్వాత గుంపు కొంత దూరం వెనకకు వెళ్ళి రాళ్ళు విసరటం ప్రారంభించినది, పోలీసు వారు అప్పుడు గుంపు వెంట పరుగెత్తి మూడు చోట్ల బాష్పవాయు ప్రయోగాలు చేశారు.

అప్పుడు ఆ గుంపు మీర్జా ఇస్మాయిల్ రోడ్డులో పెద్ద పెద్ద మొద్దులను పోగుచేసి వీధిలో వాటిని తగులబెట్టారు. మళ్ళీ పోలీసులు వచ్చి గుంపును తెరగొట్టగా అగ్నిమాపకదళాలు వచ్చి ఆ మంటలు చల్లార్చినవి ఈలోగా కొందరు వీధి దీపాలను పగలగొట్టారు.

నగరంలోని అనేక ఇతర చోట్లలో కూడా కర్రెలు, మొద్దులు, కర్రెకుర్చీలు తగులబెట్టిన సంఘటనలు జరిగినవట.

రాళ్ళు రువ్వటంలో కొందరు పోలీసువారికి, ఒక సూపరింటెండెంట్‌కు గాయాలు తగిలినవి.

ఈ సంఘటనలకు ముందు రాజస్థాన్ సచివాలయం, సివిల్ లైన్స్ ప్రాంతాలలో మాత్రమే అమలులోఉన్న కర్ఫ్యూ పట్టణ మంతటికీ విస్తరింపబడినది.

వినీ వినటంతోనే విశేషంగా ఆకర్షించే గ్రామీణ కార్యక్రమం

ఏ సాయంత్రమైనా మనకు ఏ మీ తోచకపోతే, మనం రేడియో సెట్టుని ప్రైదరాబాద్‌కు ట్యూన్ చేస్తాం. ఏ జానపద గేయమో, ఏ బుర్రకథో, ఏ విధి నాటకమో, ఏ హరికథో, ఏ నాటికో, ఏ ప్రసంగమో మనకు వినపడుతోంది, వెంటనే అది "గ్రామస్థుల కార్యక్రమం" అని మనం గుర్తిస్తాం. కార్యక్రమం మనని ఇట్టే ఆకర్షిస్తుంది. ఏదో ప్రత్యేకత కనబడుతుంది. ఏదో విశిష్టత గోచరిస్తుంది. బుర్రకథో, వీధి నాటకమో, హరికథో అయితే తప్ప కార్యక్రమంలోని ఏ అంశంకూడా పది, పదిహేను నిమిషాలకు మించి ఉండదు కార్యక్రమంలోని వివిధ అంశాలు చురుకుగా జరిగిపోతూ వుంటాయి. వైరైటీ కనపడుతుంది. అయిదు, ఆరు గొంతులు వినపడతాయి వినడం భారంగా ఉండదు. కాలం మనకు తెలియకుండా గడిచిపోతుంది. కార్యక్రమం పూర్తిగా వింటాం. విని సంతోషిస్తాం. సంతృప్తిగా రేడియో సెట్టు మూసివేస్తాం. కాని, 'ఈ కార్యక్రమం ఏమిటి? దీని లక్ష్యాలు, ఆశయాలుఏమిటి? ఇందులో వివిధ అంశాలు ఏమిటి?' అని మనం ఎన్నడూ ఆలోచించం - కారణం? 'మనం నగర వాసులం, ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల్ని ఉద్దేశించి ఏర్పాటు చేయబడింది గనక' - అంతే కాదు, ఫలాని రోజున, గ్రామస్థుల కార్యక్రమంలోని ఫలానా అంశాన్ని వందామని ముందుగా ప్లానుచేసుకోం. వాణి వచ్చి రావడంతోనే, మనం వినవలసిన సంగీత కచేరీలు, నాటికలు టిక్ చేసుకుంటాం. ఆ యా రోజుల్లో, ఆయా కార్యక్రమాలు ప్లానుప్రకారం వింటాం. కాని గ్రామస్థుల కార్యక్రమం విషయంలో వచ్చే పథం రోజుల్లో మనం ఏ ఏ అంశాలు వినాలో ముందుగా ఆలోచించి పెట్టుకోం-కారణం? అది గ్రామస్థుల కార్యక్రమం గనక, అది మనకు సంబంధించిన కార్యక్రమం కాదని అనుకోవడం వల్ల - నిజమే, ఈ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ ప్రజల్ని ఉద్దేశించి ఏర్పాటు చేయబడుతున్నదిఇందులోఏమాత్రంసందేహంలేదు కాని నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని, ఏ ఆశయాలు, ఏ లక్ష్యాలు దృష్టిలో వుంచుకొని ఏర్పాటు చేస్తున్నారో అర్థం చేసుకుంటే, ఇది గ్రామీణ ప్రజలకి ఎంత అవసరమో, నగర వాసులకి కూడా అంతే అవసరమని తోస్తుంది. అందువల్ల, ఇప్పుడు మనం ఈ కార్యక్రమం లక్ష్యాలేమిటో, ఆశయాలు ఏమిటో పరిశీలిద్దాం. అప్పుడు గాని, దాని సమగ్ర స్వరూపం, మనకు బోధపడదు, దాని విశిష్టత మనకు గోచరించదు. దాని ప్రత్యేకత మనకు కనపడదు.

గ్రామస్థుల కార్యక్రమం, నగర వాసులూ, గ్రామీణ ప్రజల మధ్య ఒక వారధి సాధనంగా పని చేస్తున్నది ఒకవేపు అది జానపద సాహిత్యాన్ని, సంగీతాన్ని, కళిల్ని నగరవాసులకి పరిచయం చేస్తున్నది ఇంకొకవేపు అది నగరాలలో జరుగుతున్న సర్వతోముఖాభివృద్ధి పల్లె ప్రజలకి సుబోధకం చేస్తున్నది. నగరాలలో జరుగుతున్న వ్యావసాయిక, ఆరోగ్య విషయిక పరిశోధనల్ని ఎప్పటికప్పుడు పల్లెటూళ్ళకి అందజేస్తున్నది. ఒకవేపు గ్రామీణ కళల్ని పురస్కరించి, ఇంకొకవైపు పల్లె ప్రజల్ని విజ్ఞానవంతుల్ని చేస్తున్నది సామాజిక ప్రాజెక్టులంటే ఏమిటో మాత్రమే మనకు తెలుసు. కాని ఈ సామాజిక ప్రాజెక్టుల ద్వారా గ్రామసీమలు ఎంత అభివృద్ధి చెందుతున్నాయో మనకు ఏమాత్రం తెలియదు గ్రామస్థుల కార్యక్రమం, ఈ సామాజిక ప్రాజెక్టులు, కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకులో జరుగుతున్న దైనందినాభివృద్ధిని, ఎప్పటికప్పుడు మన కట్టెదుట నిలుపుతున్నది.

గ్రామస్థుల కార్యక్రమం, ప్రభుత్వమూ, పల్లెటూరి ప్రజల మధ్య కూడా ఒక అనుసంధాయక సాధనంగా ఉపయ

యావదరబ్ మాతృభూమి విముక్తికి కృషి

ఇరాక్ విప్లవం తర్వాత కార్యక్రమం ఇదేనట

డెమాస్కస్, జూలై 14

నూతన ఇరాక్ ప్రభుత్వ ఆరోగ్య మంత్రి డాక్టర్ జబ్బార్ ఉమర్ ఈ రోజున ఒక ప్రకటనచేస్తూ ఇరాక్ ఇక ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో కలసి యావదరబ్ మాతృభూమి విమోచనకు, సంపూర్ణ అరబ్ ఐక్యతా సాధనకు కృషి చేస్తుందని ప్రకటించారు

రాజకీయ శరణార్థిగా 1958 నుంచి సిరియాలో ఉంటున్న డాక్టర్ ఒమర్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ "విప్లవంతర్వాత తీసుకోబోయే రెండవ చర్య ఇదే" నని అన్నారు

డాక్టర్ ఒమర్ ఇరాక్ ప్రజాపార్టీ నాయకుడు. ఈపార్టీ జనరల్ నూర్ సయ్యద్ రద్దు చేశాడు. ఆ తర్వాత ఒమర్ సిరియాకు పారిపోయాడు.

— —

హైదరాబాద్, జూలై 14

ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం జూలై 25వ తేదీన పూనాలో వివిధ రాష్ట్రాల పరిశ్రమల శాఖల మంత్రుల సమావేశాన్నొక దానిని ఏర్పాటు చేస్తున్నది.

ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు గారు పాల్గొంటారు.

మేనేజింగ్ డైరెక్టర్
(చీఫ్ ఏజంటు)
ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
హైదరాబాద్
శ్రీ ఆర్. శేషగిరిరావుగారు
ఇట్లు వ్రాయుచున్నారు:
నేను నా భార్య కొరకు కంటి అద్దములు చేయించు అవసరము కలిగినది. డాక్టరుగారి మర్యాద మరియు అనుభవము నన్ను ముగ్ధులు చేసినవి. నేను వారి కార్యాలయము చూడగా నాగరికత మూర్తీభవించి అధునాతన యంత్ర సామగ్రి అమరి అన్ని సౌకర్యములనే నొసగుచుండెను. వారి పోరూం "అనాఆప్టిక్స్" నిజాంపాహిరోడ్డున హైదరాబాద్, సికింద్రాబాదులలో తనకు కానే పాటియనుకట్లు కలదు. ప్రత్యేకముగా స్త్రీలకు మంచి సౌకర్యము కలదు. అనుభవజ్ఞుడైన డాక్టరుగారు తన నైపుణ్యమువల్ల ఏవస్తువులు ఏ ప్రకారము అమర్చవలెనో ఆయా తరగతుల ప్రకారము విధించినందున అవసరముగల వారలకు చాలా సౌఖ్యము కలిగెను.
(సం) 12-7-58

విజయవంతమైన రవ సంయుక్త వారం!
రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి
శ్రీ కృష్ణ మాయ
(నారద సంసారం)
రీగల్—ఖైరతాబాద్
సుందర్ ఖమ్మం
(Trupix)
జి.ఆర్. టాకీస్ హనుమకొండ
- సమియా రిలీజ్ -

ది సిర్పిల్క్ లిమిటెడ్
సిర్పూర్—కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)
మేనేజింగ్ ఏజంట్లు:-
బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్
మామూలు సహజసిద్ధమైన సిల్కుకు ఏ విధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రంగల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది
సుందరమైనవి * మన్నికైనవి
తేలికైనవి * ప్రకాశవంతమైనవి
తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం

ఇజహీంపట్నం ఉపాధ్యాయ సంఘం

ఇబ్రహీంపట్నం, జూలై 13

ఇబ్రహీంపట్నం తాలూకా ప్రభుత్వోపాధ్యాయ సంఘం కొన్నిలు సమావేశం నిన్న స్థానిక సామాజిక మందిరంలో జరిగింది. కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ వి. పి. రామవాచార్యులుగారు అధ్యక్షత వహించారు. ఎగువ సభసభ్యులు శ్రీ కాళోజీ నారాయణరావుగారు, శ్రీ మనోహర్ రావుగారు ప్రత్యేకాహ్వానంపై సభకువిచ్చేసి సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.

తాలూకా పలుమూలలనుంచీ వందమంది పైగా ఉపాధ్యాయులు విచ్చేశారు కొన్నిలుకు ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకొనబడింది.

తాలూకా అధ్యక్షులు శ్రీ వి. గురుచరణం, కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్. పద్మనాభాచారి, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె. యాదగిరిరావు, కోశాధికారి శ్రీ మహమ్మద్ ఖాజా బుద్దీన్ గారలు జిల్లా కేంద్ర కొన్నిలుకు శ్రీ సీతారామయ్య. శ్రీ అల్ఫ్రిడ్, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ వి. గురుచరణం గారలు ఎన్నికైనారు.

సభవారు కొన్ని ముఖ్య తీర్మానాలు చేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎగువసభకు ఎన్నికైన శ్రీ మనోహర్ రావుగారికీ, శ్రీ కాళోజీ నారాయణరావుగారికీ, కేంద్ర అధ్యక్షులు శ్రీ వి పి రామవాచారిగారికి సన్మానం జరుపబడింది. ఈ సన్మానసభకు రాష్ట్ర శాసనసభ్యులు డాక్టర్ లక్ష్మీనరసయ్యగారు అధ్యక్షత వహించారు. అతిథులు ముగ్గురికీ సన్మానపత్రం సమర్పించబడింది. ప్రశంసాపత్రం కాంబాలాలో వారు సత్కరించబడినారు. కార్యదర్శి శ్రీ సిట్టల సుబ్రహ్మణ్యంగారు అతిథులు ముగ్గురి గుణగణాలను, సేవా నిరతిని, కార్యదీక్షను ఉగ్గడించారు

అతిథులు మువ్వురు యథోచితంగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంలో అల్పాహార విందు గూడా జరిగింది. శ్రీ కాళోజీగారి అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది.

ఢిల్లీలో మరిమూడు ఎన్‌కెఫాలిటిస్ కేసులు

న్యూఢిల్లీ, జూలై 14

ఢిల్లీ ఆస్పత్రులలో నిన్న ఎన్‌కెఫాలిటిస్ (మెదడు వాపు) రోగులు మరి ముగ్గురు చేర్చుకోబడినారు.

నిన్న మరొక బాలుడు ఈ వ్యాధి వల్ల చనిపోయాడు. దీనితో నగరంలో గత ఆరు రోజులలో ఈ వ్యాధి వల్ల మరణించిన వారి సంఖ్య ఏడు వరకు చేరినది.

ఈ రోజు మాత్రం కొత్త కేసు లేమీ రాలేదు.

ఇరాక్ పరిస్థితిపై భద్రతామండలి పరిశీలన

అమెరికా అభ్యర్థన

వాషింగ్టన్, జూలై 14

మధ్య ప్రాచ్య పరిస్థితిని పరిశీలించడానికి భద్రతా మండలి రేపు ఉదయం అత్యవసర సమావేశాన్ని జరపాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ నేడు కోరారు.

ఇరాక్ విప్లవంపై, లెబనాన్ కల్లోలంపై ఉన్నత సైనిక, రాజకీయ సలహాదారులతోను, కాంగ్రెస్ (పార్లమెంట్) నాయకులతోను రెండు గంటలసేపు సంభాషణలు జరిపిన అనంతరం ఈ విషయం ప్రకటించబడింది.

ఈ సమావేశంలో పాల్గొన్న డెమోక్రట్ సెనేటర్ మైక్ మాన్స్‌ఫీల్డు విలేఖరులతో ముచ్చటిస్తూ లెబనాన్‌లో పరిస్థితిని అదుపులో పెట్టడానికి అక్కడికి సమితి అత్యవసర సేనను పంపవలసిందిగా భద్రతా మండలి కోరబడవచ్చునని అన్నారు.

"మనం లెబనాన్ పరిస్థితిని స్థిరీకరించి మధ్యలో తటస్థ ప్రాంతాన్ని సృష్టించగల్గితే ఇరాక్ తిరుగుబాటు ఆ దేశం మట్టుకే పరిమితమై ఉంటుందని" ఆయన అన్నారు

లెబనాన్‌లో ప్రత్యక్ష సైనిక జోక్యం కల్పించుకొనడానికి బదులుగా భద్రతా మండలిని జోక్యం చేసుకోవాలని కోరటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ రాత్రి అమెరికా భద్రతా మండలిని సమావేశపరచాలని కోరుతూ అధ్యక్షుడైన కొలంబియా సభ్యుడు డాక్టర్ అల్ఫోన్సోకు లాంచవ హ్రాయంగా లేఖ వ్రాసినది.

భద్రతా మండలి మంగళవారం రాత్రి 8 గంటలకు (భారత కాలమానం ప్రకారం) సమావేశం ప్రారంభించగలదని తెలుస్తున్నది.

సైనిక సహాయం కోసం జోర్డాన్ రాజు అభ్యర్థన

ఇస్తంబుల్, జూలై 14

జోర్డాన్ రాజు హుసేన్ ఇరాక్ పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను అమెరికా, టర్కీని సైనికసహాయం కోరాడని అంకారాలో జోర్డానీ రాయబారి అబ్దుల్ మెగిద్ ఖాయదర్ అన్నట్టు ఇక్కడికి అందినవార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈరాక్ రాజు, పాకిస్తాన్ అధ్యక్షుడు, టర్కీ అధ్యక్షుడు, టర్కీ, ఈరాన్ ప్రభృతులు నేడిక్కడ రహస్య సమావేశం ప్రారంభించారు. వీరు సమావేశం జరుపుతున్న విదేశాంగశాఖ కార్యాలయంచుట్టూ ఎన్నడూ కనీవినీ ఎరుగని కంటె భద్రతావర్గాలు గైకొన బడినవి అంకారా రాజకీయవర్గాలలోనంచి లనంకూడా ఇంకా తగ్గలేదు.

సిరియాలో ఆనందోత్సాహ ప్రదర్శనలు

డెమాస్కస్, జూలై 14

ఇరాక్ విప్లవాన్ని గురించిన వార్తలు తెలియగానే డెమాస్కస్ నగరంలోను, సిరియాలోని ఇతర పెద్ద పట్టణాలలోను ప్రజలు ఆనందోత్సాహాలను ప్రకటిస్తూ ప్రదర్శనలు జరిపారు.

"ఇరాక్ విప్లవం పాలస్తీనా విమోచనోద్యమంలో పెద్ద ముందంజ" అని అన్నాడు సిరియా మాజీ అధ్యక్షుడు షుక్రీఅలీ కువాట్లీ.

ఈ విప్లవం వల్ల లెబనాన్, జోర్డాన్‌లు కూడా వెంటనే విముక్తి పొందగలవని సిరియా ప్లానింగ్ మంత్రి శ్రీ హసన్ జబ్బార్ జోస్యం చెప్పారు.

మధ్య ప్రాచ్యంలో సామ్రాజ్యవాదుల కంచుకోట బాగ్దాద్‌లో ధ్వంసం చేయబడినది, బాగ్దాద్ కూటమి అంతరించినది అని ఆయన అన్నారు.

— —

కేరళ విద్యార్థుల సమ్మె

అల్లెప్పీలో మరో 134మంది అరెస్టు

ఎర్నాకులం, జూలై 14

అల్లెప్పీలో 55 మంది విద్యార్థులను అరెస్టు చేసినందుకు నిరసనగా సమ్మె చేయాలని కేరళ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని అల్లెప్పీలో, ఎర్నాకులంలో ఈ రోజున 500 మంది విద్యార్థులు సమ్మె చేయగా అల్లెప్పీలో మరో 134 మంది విద్యార్థులు కస్టడీలోకి తీసుకొనబడినారు.

పడవ ప్రయాణపు కన్సెషన్ రద్దు చేసినందుకు నిరసనగా విద్యార్థులు సమ్మె చేశారు.

గ్రామస్తుల కార్యక్రమం

(2వ పేజీ తరువాయి)

వ్యత యివ్వక తప్పదు. నేటి సమస్యల్ని తప్పించుకొని తిరగడానికి వీలు లేదు వాటిని ఎదుర్కొనాలి, పరిష్కార మార్గాల్ని సూచించాలి. ఉదాహరణకి నేడు దేశంలో ఆహారానికి సంబంధించిన కొరత వుంది. అందులోనం అధికోత్పత్తి జరగడం చాలా అవసరం దీనికోసం పథకం వేయవలసిన జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఆహార విషయంలో అధికోత్పత్తి జరగాలంటే రైతులు ఆరోగ్యంగా ఉండాలి బాగా మన దేశంలో వ్యవసాయమే ప్రజల ప్రధాన వృత్తి భూమికిసంబంధించిన సమస్యలకి కూడా గ్రామస్థుల కార్యక్రమంలో ప్రాముఖ్యత వుండక తప్పదు. అందువల్ల దీనిలో, వ్యవసాయానికీ, పశు ఆరోగ్యానికీ, ప్రజారోగ్యానికీ, భూ సంస్కరణలకీ, ఎంతో విశిష్టత ఉండక తప్పదు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్,- ఈ మూడు మాసాల్లో జరుగనున్న ఈ కార్యక్రమాల్లో, ఈ విషయాలకి ఎంత ఉన్నత స్థానం ఇవ్వబడిందో ఇక్కడ మచ్చుగా పరిశీలిద్దాం. లాభసాటి వ్యవసాయం అనే శీర్షిక క్రింద, ఈ విషయాలపై సంగతులు ఏర్పాటు చేయబడ్డాయి. నీటిహారుదల, ఎరువులు, మేలు రకపు విత్తనాలు, భూమిని సేద్యార్హం చేయడం, పంటల రక్షణ, ఆధునికవ్యవసాయ పద్ధతులు- పనిముట్లు, పండ్లు, పూలతోటలు, వ్యవసాయ కేంద్రాల నిర్వహణ మొదలైనవి- ఈ విషయాలపైన నిపుణుల ప్రసంగాలు జరుగుతాయి, వ్యవసాయ గోష్ఠుల్లో, ఉల్లి-వెల్లుల్లి సాగు, ఎరువులు- ఎరువులు చేయడం, భూసారం-దాన్ని ఎలా కాపాడడం, రెండు పంటలు, కుప్పలు మామూలు జబ్బులు, చెరకు నాటి నిర్వహణ, భూమి పగుళ్లు, మొదలైన విషయాలు ఏర్పాటు చేయబడ్డాయి ఈ గోష్ఠుల్లో ఆయా పంటల్లో అనుభవం గల పల్లెటూళ్లలోని రైతులు నిపుణులు పాల్గొంటారు. సమస్యలు కాల్యంగా చర్చిస్తారు. నిపుణులు సమస్యల పరిష్కార మార్గాన్ని సూచిస్తారు. ఇంతేకాక, ఈ మూడు మాసాలలో ఏర్పాటు చేయబడిన కొన్ని ప్రసంగాలు ఇక్కడ మచ్చుకి ఉదహరింపబడుచున్నాయి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య ప్రణాళికలు, చలికాలానికి రైతులకి ఆరోగ్య సూచనలు, - ఆంధ్ర ప్రదేశ్‌లో మేలు రకపు పశువులు, కార్మిక సంక్షేమం, కొలతలు, తూనికల మెట్రిక్ పద్ధతి, వ్యవసాయ సహకార సంఘాలు, సాముదాయక వ్యవసాయం, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, భూదాన యజ్ఞం, మార్కెటింగ్ సహకార సంఘాలు మొదలైనవి, ఈ ప్రసంగాలు, ఒక్కొక్కటి ఎనిమిది నిముషాలకి మించవు. విజ్ఞానదాయకంగావుంటాయనడంలో ఎమాత్రం సందేహం లేదు - కారణం, ఆయా విషయాల్లో దక్షత గలవారే ఈ ప్రసంగాల్ని యిస్తున్నారు కనక.

అన్నిటికీ తగు స్థానం

గ్రామస్థుల కార్యక్రమం ఒక ప్రత్యేక పంచాంగం. దీనిలో అన్ని విషయాలకు తగిన స్థానం ఉంటుంది. చరిత్ర సాహిత్యం, భూగోళం, వ్యవసాయం, పశువైద్యం, ఆరోగ్యం మొదలైన విషయాలు అన్నీ చర్చించబడుతాయి హరిహ్యానికి సంబంధించినంత వరకు వచ్చే మూడు మాసాల్లో శాస్త్ర పరిచయం అనే శీర్షిక క్రింద కాకినాడ, ఉత్తర హరివంశము, అమరుక్తమాల్యద, బసవ పురాణము, కళాపూర్ణోదయము, కాళహస్తి మహాత్మ్యము మొదలైన ప్రసంగాలు ఏర్పాటు చేయబడ్డాయి. వివిధ సాహిత్య ప్రక్రియలకి ఈ కార్యక్రమంలో సముచిత స్థానం వుంది, కథానిక, నాటిక, స్కెచ్, నవలిక, సంభాషణ, వ్యాసం ఇత్యాదులు. స్త్రీల కార్యక్రమాలు, బాలబాలికల కార్యక్రమాలు ఇందులో ఇమిడి వుంటాయి సంగీతం ఉంటుంది. నాటికలు ఉంటాయి, పురాణ కాలక్షేపాలు, బుర్రకథలు, హరికథలు, వీధి నాటకాలు, గొల్లసుద్దులు, ఒగ్గు కథలు అన్నీ ఉంటాయి. రేడియో స్టేషన్ ప్రజల కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు నడుపుతుంది. ఈ కార్యక్రమాలన్నీ కుదించుకొనివచ్చి దీనిలో స్థానం ఏర్పరచుకుంటాయి. గ్రామస్థుల కార్యక్రమం చిన్న మోతాదులో ఒక రేడియో స్టేషన్‌లో జరిగే కార్యక్రమాల నన్నిటినీ ప్రతిఫలింప జేస్తుంది.

సాధారణ కార్యక్రమాల్లో అంతర్భాగంగా వున్న రేడియో రిసీవర్లు, వార్తా వాహనులూ, గ్రామస్థుల కార్యక్రమాల్లోనూ వుంటాయి. అప్పుడు గ్రామస్థుల కార్యక్రమానికి సంబంధించిన మైక్ విధి గ్రామాలకు తరలిపోతుంది. వారి ప్రతిభను దర్శిస్తుంది. జాతరలకి వెళ్తుంది, యాత్రలు చేస్తుంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వార్తా వాహనుల్ని సమీపించి వివరాలను అందజేస్తుంది. గొప్ప ప్రాజెక్టులకు వెళ్ళి అవి ప్రాజెక్టులకి సంబంధించిన విషయాన్ని తెలియజేస్తుంది. మన ప్రభావాన్ని కలిగించినట్టు, నేటి నీటి పారుదల పథకాలు మనకు ఎంతో ఉపకరించాయి. ఈ ఉపయోగాల్లో కొన్నింటిపైన గ్రామస్థుల కార్యక్రమంలో వచ్చే మూడు మాసాల్లో రూపకాలు ప్రసారం చేయబడుతాయి. తుంగభద్రా ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొదలైనవి ఇందులో మచ్చుకుకొన్ని ఇది గ్రామస్థుల కార్యక్రమ స్వరూపం-ఇది సమగ్ర స్వరూపం కాదు ఆత్మాత్రంగా, ఈ స్వరూపాన్ని చిత్రీకరించడం జరిగింది, ఇది ఒక చిత్రీకరణం. ఈ ప్రపంచాన్ని తరచిన కొద్దీ అమూల్య రత్నాలు వెలువడుతాయి కార్యక్రమం యావత్ప్రపంచాన్ని సాక్షాత్కరింప జేస్తుంది. మన దేశానికి గ్రామాలు వెన్నెముక వంటివి. వాటి సౌభాగ్యం పైననే దేశాభ్యుదయం ఆధారపడి వుంది. కాగా, నూటికి ఎనభై మంది ప్రజలు ఇప్పటికీ గ్రామాల్లో నివసిస్తున్నారు. దేశాభ్యున్నతికి గ్రామాలే మూలకందాలు, ఈ విషయాన్ని గుర్తించే, కేంద్ర ప్రభుత్వం వివిధ భాషల్లో, గ్రామస్థుల కార్యక్రమాల్ని నడుపుతున్నది. కాగా వాటికి ప్రత్యేక ప్రాముఖ్యత నిస్తున్నది. తెలుగులో ఈ కార్యక్రమం ప్రతిరోజూ 6.15 నిమిషాల నుండి, 7.30 నిమిషాల వరకు హైదరాబాద్, విజయవాడ కేంద్రాల నించి జరుగుతున్నది మద్రాస్ ఈ కార్యక్రమాన్ని రికార్డు చేస్తున్నది, గ్రామస్థుల శాఖ, నగర వాసులకి కూడా ఈ కార్యక్రమం ఎంత ముఖ్యమైందో పాఠకులే నిర్ణయించగలరని మా ఆశయం: గ్రామస్థుల కార్యక్రమాన్ని కూడా విని, దీనిని విజయవంతం చేయ వలసిందని నగర వాసులకు మా మనవి.

బ్రిటిష్ రాయబారి కార్యాలయం ధ్వంసం

బాగ్దాద్ తిరుగుబాటు దారులు తగులబెట్టినట్టు వార్త

లండన్, జూలై 15

బాగ్దాద్‌లో తిరుగుబాటు దారులు బ్రిటిష్ రాయబారి కార్యాలయాన్ని ధ్వంసంచేసి, తగులబెట్టారని తెలుస్తున్నది.

బ్రిటిష్ రాయబారి కార్యాలయం తగులబెట్టినట్టు ఇటలీ ప్రభుత్వం తెలిపినదని, ఆ వార్తను ధృవపరచడానికి ప్రయత్నిస్తున్నామని విదేశాంగ ప్రతినిధి ప్రకటించాడు.

అయితే బాగ్దాద్ లోని బ్రిటిష్ రాయబారి, ఇతర సిబ్బంది మాత్రం మరక్షితంగా ఉన్నారని ఆ ప్రతినిధి అన్నాడు.

అయితే కార్యాలయ భవనంపై దాడి జరిగినప్పుడు చెదురుగా వచ్చిన ఒక తుపాకిగుండు తగిలి భవన నిర్వాహకుడు కర్నల్ గ్రాహం మరణించాడని తర్వాత వచ్చిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది.

బ్రిటిష్ రాయబారి కార్యాలయ సిబ్బందిలో ప్రాణాలు కోల్పోయింది ఈతడు ఒక్కడేనని, తక్కిన వారంతా క్షేమంగా ఉన్నారని తెలుస్తున్నది.

ఈ సంఘటనపై నేటిరాత్రి మంత్రి వర్గం పరిశీలన జరుపుతుందని బ్రిటిష్ ప్రతినిధి ఒకడు నిన్నరాత్రి తెలిపాడు.

గత రాత్రి 12-30 గంటల (భారత కాలమానం) వరకు 11 గంటలలో బాగ్దాద్ రాయబారినుంచి విదేశాంగ శాఖ ఏ సమాచారాన్ని పొందలేక పోయిందనిఅన్నారు.

ఇరాక్‌లో తిరుగుబాటుదార్లు ప్రభుత్వం స్థాపించబడిందన్న వార్తను బ్రిటిష్ పార్లమెంటుకు విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ అందజేశారు.

ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ వెంటనే మంత్రివర్గంలోని సీనియర్ అధికారులను పిలిపించి సుదీర్ఘ చర్చలు జరిపారు. 80 నిమిషాల పాటు విడి చర్చలు జరిపిన అనంతరం తక్కిన మంత్రులందరిని పిలిపించారు

కామన్స్‌లోమాట్లాడుతూ లాయిడ్ పత్రికలలో, రేడియోలో వచ్చిన వార్తలంటే ఎక్కువ సమాచారం తనదగ్గిరేమీ లేదన్నారు.

అమెరికన్ యుద్ధ విమానాలు యూరప్ ప్రయాణం

వాషింగ్టన్, జూలై 15

అమెరికా వైమానికశాఖ విమానాలు "బాన్సీ" ఈరోజున యూరప్‌కు బయల్దేరి వెళ్ళవలసినదిగా ఆదేశింపబడినట్టు రక్షణశాఖ ప్రకటించినది.

ఈ విమానాలసంఖ్యకాని, అవి ఎక్కడికి వెడుతున్నాయనే విషయంకాని తెలుపబడలేదు.

— —

రాజధాని నుంచి రేడియో ప్రసారాలు

(2వ పేజీ తరువాయి)

లో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నిమిషాల వించిన్నీ. ఈ కార్యక్రమాలు పరిసారమౌతాయి. ఈ విద్యాసంవత్సరం మొదటిభాగంలో తెలుగులో ప్రసారంఅయ్యే పాఠశాలా కార్యక్రమాలకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ యస్ బి పట్టాభి రామారావుగారు ఈ నెల 7వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈనెల పదహారవతేదీనించి హైదరాబాదులోని ఆకాశవాణి కేంద్రంలో మీడియంవేవ్ యంత్రంమీద ప్రసారమయ్యే కార్యక్రమాలను, 740 కిలోసైకిల్సుకు సరియైన 405.4 మీటర్ల మీద వినవచ్చు. వీటిని హైదరాబాద్ 'ఏ' నుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలుగావ్యవహరిస్తారు.

షార్టువేవ్ మీద ప్రసారమయ్యే కార్యక్రమాలు ఉదయంపూట 7.140 కిలోసైకిల్సుకు సరియైన, 42.02 మీటర్ల మీదా, మధ్యాహ్నంపూట 9.720 కిలోసైకిల్సుకు సరియైన 30.86 మీటర్ల మీదా, సాయంకాలమూ, రాత్రి సమయాలలో 4,938 కిలోసైకిల్సుకి సరియైన 60.14 మీటర్లమీద ఈ కార్యక్రమాలు వినవచ్చు.

— —

నేటి కార్యక్రమ విశేషాలు

హైదరాబాద్, జూలై 15

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో ప్రొత్తగా యేర్పాటుచేసిన పది కిలోవాట్ల షార్టువేవ్ ప్రసార యంత్రం ఈ నెల పదహారవ తేదీ సాయంత్రం అయిదు గంటలనుండి పనిచేయటం ప్రారంభిస్తుంది. యీ సందర్భంలో ప్రసారమయ్యే ప్రత్యేక కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశంలో నాగస్వరానికి సంబంధించి ప్రఖ్యాతి గణించిన పాలపర్తి పిచ్చయ్య పారిగారి సంగీతాయిద్యమూ, శ్రీ బాలమురళీ కృష్ణగారి సాయంకాలపు "యాకుంబేంద్ర పార పొం ధవళా" అన్న బృందగానమూ, శ్రీయుతులు హజరత్ ఖాంసాహెబ్ హైదరాబాదీ, సికందర్ అలీ ఖాన్, నాహిద్ సిద్దికీ కవ్వాలీ పాడిన ఫలకీ ఉరుదూ కావ్యగానమూ ఏమారి యస్. కనకదుర్గగారిచే సంగీతం తీర్థులవారి కృష్ణలీలా తరంగిణిలో కొన్ని ఘట్టాల నృత్య ప్రదర్శనమూ, విద్వత్శ్రీ చ్వారం వెంకటస్వామి నాయుడూ, శ్రీ గజానన్‌రావు జ్యోషిగారల పీడేలు వాయిద్యమూ శ్రీ మణిక్ వర్మగారిచే హిందూస్తానీ గాత్ర సంగీతమూ ఈ సందర్భంలో ఏర్పాటవుతాయి. ఈ కార్యక్రమాలన్నీ కూడా 740 కిలో సైకిల్సుకు సరియయిన 405.4 మీటర్లమీద, 4,988 కిలోసైకిల్సుకు సరియయిన 60.14 మీటర్లపైనా వినవచ్చు. ఆకాశవాణి విజయవాడ కేంద్రంవారు కూడా ఈ కార్యక్రమాలన్నీ రికార్డుచేస్తారు.

కార్యక్రమాలు

గురువారం, జూలై 17, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7-00 తెలుగున వార్తలు 7-15 డి. సరోజ 8-00 ఆంగ్లమున వార్తలు 8 15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఖయాల్ 1-00 మహిళామండలి 1-30 శాస్త్రీయ సంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 వేణువు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 రసజ్ఞుని భావనలో కవిమూర్తి: శ్రీ వాధుడు 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము 8-45 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 డి. సరోజ 10-00 శైలజా మహాబలేశ్వర్ కర్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని:తరంగాలు 7-00 తెలుగున వార్తలు 7-15 డి. సరోజ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి 1-30 శాస్త్రీయ సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు 2-00 వయోలిన్: నిలయ విద్యాంసుడు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 వయోలిన్: నిలయ విద్యాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి:

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రసజ్ఞుని భావనలో కవిమూర్తి: శ్రీ వాధుడు 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము 8-45 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 డి. సరోజ 10-00 శైలజా మహాబలేశ్వర్ కర్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కావలెను
శాస్త్రీయ ఎంబ్రాయిడరీ చేయబడిన అంగవస్త్రములకు పాత్రులైయు ఏజంట్లు కావలెను. కాంపిల్సు, వివరాలు ఉచితం.
Western Textiles, Ludhiana-6

ప్రెసిడెంట్
ఫౌంటెన్ కలాలు

ప్రతిచోట అమ్మబడును
43

శిక్షణ ఇవ్వబడును
ఎస్. ఎస్. ఎల్. సి లేక హెచ్. ఎస్. సి. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు
అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను పని చేయుటకు శిక్షణ ఇవ్వబడును, టెయిలరింగు 3 నెలలు. వివ ముగుకు 18 వయా పైనలు పంపవలెను.
ప్రిన్సిపాల్
ఆంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ టెయిలరింగ్ కాలేజి, పొత్తూరు వారి తోట, గుంటూరు-1.

విజయవంతమైన 6వ సంయుక్తవారం!
వినోద ప్రొడక్షన్స్ వారి
మహాదేవి
సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. కె. రామచంద్రన్
సాగర్ హైదరాబాద్ చిత్ర సికింద్రాబాద్
రామాటాకీస్ కొత్తగూడెం రాధాకృష్ణ మహబూబ్‌నగర్
(Cima) - పూర్ణా రిలీజ్ -



అనాజ్‌పూర్ సంక్షేమ విస్తరణ కేంద్రం

శ్రీమతి ఇందిరాగాంధీచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 14

కేంద్ర సాంఘికసంక్షేమశాఖ ఆధ్వర్యంలో శ్రీమతి ఇందిరాగాంధీ గతగురువారంనాడు నగరానికి 20 మైళ్ళ దూరంలోఉన్న అనాజ్‌పూర్ సంక్షేమ విస్తరణ ప్రాజెక్టుకేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీమతి లలితాసదాశివ్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ కేంద్రాన్ని ప్రారంభిస్తూ తాము గ్రామస్థులమధ్య ఉండడమూ, లోతట్టు గ్రామాలలో ఒక సంక్షేమకేంద్రం ప్రారంభించబడడమూ తనకెంతైనా సంతోషం కలిగిస్తున్నదిఅన్నది. దేశమంతటా జయప్రదంగా నడుస్తున్న కేంద్రాలను ఆమె పేర్కొని ప్రజల సహకారంవల్లనే అవి జయప్రదంగా నడుస్తున్నవని అన్నది ఈ కేంద్రానికి, కేంద్రంలో పనిచేసే సిబ్బందికి సంపూర్ణంగా తోడ్పడాలని ఆమె గ్రామస్థులను ఉద్బోధించింది.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సలహాబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి ఏ. సి. కృష్ణారావ్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ విస్తరణ ప్రాజెక్టులు చేపట్టిన పథకాలనుగూర్చి, సంక్షేమ కార్యక్రమాలనుగూర్చి వివరించి చెప్పింది. ఈ ప్రాజెక్టులు ఎలా సాగుతున్నదీ, తమ సాంఘిక ప్రమాణాలను హెచ్చించుకోడానికి ప్రజలు ఎలా తోడ్పడుతున్నదీ ఆమె తెలిపింది.

హైదరాబాద్ జిల్లాలో రెండవ సంక్షేమ విస్తరణ ప్రాజెక్టుక్రింద స్థాపించబడిన కేంద్రాల్లో అనాజ్‌పూర్ కేంద్రం ఒకటి. ఇతర కేంద్రాలు నాదర్‌గుల్, రాంపల్లి, హయత్‌నగర్, కొత్తపేమల అనేవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రతి జిల్లాలోనూ అధమపక్షం నాలుగు ప్రాజెక్టులనైనా యేర్పరచాలని కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని అనుసరించి రెండవ సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు ప్రారంభించబడింది.

1954లో ప్రారంభించబడిన మొదటి ప్రాజెక్టులో 5 కేంద్రాలు మాచారం, ఉప్పల, రామనాథపురం, అంకుశాపురం, ఏదులాబాదులలో ఉన్నవి. అన్నీ హైదరాబాదుకు 20 మైళ్ల లోపు దూరంలో ఉన్నవి.

అందోల్‌లో ఏడవ తరగతి స్థాపన

అందోలు, జూలై 14

అందోలు ప్రాథమిక పాఠశాలలో మాతనముగా 7వ తరగతి ప్రారంభింప బడుచున్నది. అందోలు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ నేరెల్లా రెడ్డి వకీల్, పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నర్సింహా గౌడ్, కృషివల్ల జోగిపేట వర్తక ప్రముఖులు మనసానివల్లె విశ్వనాథం, పర్వయ్య, వీరేశలింగం, రంగా కిష్టయ్య, చింతల శంకరయ్య, ఎడిరె చెన్నయ్య, బుక్కరాజయ్య, అందోలు వెంకయ్యగారలు ఒక్కొక్కరు 75 రూపాయలు విరాళమిచ్చారు.

ఔన్ కమిటీ అధ్యక్షులగు శ్రీ బస్వ మానయ్య ఎం. ఎల్. ఏ గారు పురపాలక నిధినుండి పాఠశాలకొరకై 1000 రూపాయలు నొసగుటకు వాగ్దానము చేసి, కమిటీలో తీర్మానింపజేశారు. శ్రీ దర్జి వీరయ్యగారు, శ్రీ టి. నారాయణగారు, విద్యార్థి సంఘ కార్యకర్తలు మొదలగు వారు చందాలు వేసుటయేగాక ఎంతో కృషి సలిపారు

తమిళ శాసనాలలో నాగరి లిపి

పురావస్తు శాఖకు లభించిన అమూల్య సమాచారం

న్యూఢిల్లీ, జూలై 18

భారత ప్రభుత్వ పురావస్తు శాఖవారు తామ్ర శాసనాలు, శిలా శాసనాలను గురించి యిటీవల జరిపిన పరిశోధనలో దేవనాగరలిపిలో ఒక తమిళ శాసనం వున్నది. పురాతన లోహ, శిలాశాసనాలను గురించి 1951-52వ సంవత్సరానికి ప్రచురించబడిన నివేదికలో 9వ శతాబ్దం తాయారు శాసనాల వివరాలు కూడా ఉన్నాయి. ఈ సమీక్షా కాలంలో తామ్ర శాసనాలు, శిలా శాసనాలు సుమారు 2500 వరకూ పరిశీలించబడ్డాయి. పండితులకు, దేవాలయాలకు, ధర్మసంస్థలకు భూములను అస్తులను దానం చేసబడినట్లు వాటిలోని పెక్కు శాసనాలు తెలుపుతున్నాయి. సేకరించబడిన ప్రాచీన శాసనాలలో ప్రాహ్మీ లిపిలో వున్న శాసనాలు మూడు వున్నాయి ఇవి మధుర (మద్రాసు రాష్ట్రం) కు సమీపంలోని తిరుప్పరన్ కుణ్రంలో లభించాయి.

తంజావూరులోని రంగనాథ దేవాలయంలోపల గోడపైన ఒక శాసనం 1453 (క్రీ.శ. 1564) సంవత్సరం నాటిది. విజయనగరం ప్రభువైన అచ్యుతరాయలు రాజ్యం చేస్తున్న కాలం అది. తమిళ భాషకు నాగరి లిపిని వుపయోగించబడడం ఆ శాసనపు యొక్క విశిష్టత. దేవాలయాలలోని శాసనాలకు తెలుగు, కన్నడ లిపుల వాడకం విశేషంగా కనిపిస్తుంది. తమిళ భాషకు నాగర లిపి ఉపయోగించబడిన శాసనం 12వ శతాబ్దంలో కడప జిల్లాలో వెలిసింది

చోళ రాజుల కాలంలో బాకీ తీర్పు రందుకు తైలుశిక్ష విధించబడినట్లు మద్రాసులో లభ్యమైన మరొక శాసనం తెలుపుతున్నది.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarram-Jahi Road, Hyderabad, Editor; K.S Subrahmanyam.

ప్రజాస్వామ్య రక్షణసంఘం

కేరళలో స్థాపించడానికి కమ్యూనిస్టేతర పక్షాల నిర్ణయం

తిరువేంద్రం, జూలై 15

కాంగ్రెసుమొదలైన అనేకకమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలవారు గతవారం ఇక్కడ సమావేశమై కేరళలో ప్రజాస్వామ్య రక్షణసంఘాన్నిస్థాపించడానికి నిశ్చయించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్, కె. ఎస్. పి, ఆర్. ఎస్. పి. పార్టీలున్నవి. ఈ రంగం స్థాపనకు సభవారు ఒక కమిటిని యేర్పరిచారు. ఈ సంఘం సాగించవలసిన కార్యక్రమాలను నిర్వచించడానికిగాను ఆగస్టులో ప్రజాస్వామ్య పక్షాల వర్కర్ల సమ్మేళనాన్ని సమావేశ పరచడానికి కూడా సభవారు నిశ్చయించారు.

కొత్తగూడెంలో ఉపాధ్యాయులకు వసతి గృహాలు

సింగరేణి కాలరీస్ మేనేజర్‌ను జిల్లావిద్యాధికారి అభ్యర్థన

కొత్తగూడెం, జూలై 15

ఖమ్మంజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. అప్పారావుగారు గత వారాంతంలో కొత్తగూడెంవచ్చి సింగరేణి బొగ్గుగనుల జనరల్ మేనేజరు శ్రీ నార్‌గుండ్‌కర్‌గారిని కలుసుకున్నారు ఉపాధ్యాయులకు నివాస గృహాలు నిర్మించాలని విద్యాశాఖాధికారి గనుల జనరల్ మేనేజరును కోరారని, అయిన చెప్పినదానిని జనరల్ మేనేజర్ సానుభూతితోవిని-అలాగే గృహాలను నిర్మిస్తామని-హామీ యిచ్చారని తెలుస్తున్నది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

15-7-1958 మంగళవారం

బంగారు తీగెలు	71-0-0	72-8-0
సన్నబియ్యంకొ॥	65-0-0	72-0-0
దొడ్డు బి॥	—	—
బి॥ అక్కుల్లు	60-0-0	68-8-0
19 వ నెంబరు	59-0-0	62-8-0
24 నెంబరు బి॥	68-0-0	69-0-0
కుసుమ బి॥	62-0-0	62-8-0
ఢిల్లీఖోగాలు బి॥	63-0-0	64-0-0
కె. 12 బియ్యము	63-0-0	64-0-0
జొన్నలు-తెల్లవి	40-0-0	41-12-0
,, చట్టి	39-0-0	—
,, పచ్చ	40-0-0	—
పసుపు	59-0-0	60-8-0
కందులు	55-8-0	60-8-0
ఎర్రకందులు చి॥	53-1-0	55-0-0
పెసలు	63-0-0	—
మినుములు	52-8-0	55-8-0
శనగలు	46-4-0	48-0-0
ఉలవలు	...	—
బెల్లము	41-0-0	50-0-0
మిర్చి	140-0-0	202-0-0
చింతపండు	48-0-0	50-0-0
ఉల్లిగడ్డ	15-0-0	22-0-0
గోధుమలు	69-0-0	72-0-0
కుసుమలు	45-0-0	47-0-0
నువ్వులు	100-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	—	—
ఇలాతిపలుకు పె॥	89-0-0	90-0-0
ఆముదాలు	64-0-0	63-0-0
వత్తిగింజలు	88-0-0	95-0-0
నూనె 12 సేర్లు	10-12-0	—
కందిపప్పు పె॥	76-0-0	80-0-0
కందిపప్పు చి॥	68-0-0	74-0-0
మినప పప్పు	70-0-0	74-0-0
పెసర పప్పు	80-0-0	95-0-0
శనగ పప్పు	56-0-0	60-0-0
సిరశనగపప్పు	78-0-0	81-0-0
లంకపప్పు	60-0-0	—
ధనియాలు	46-0-0	56-4-0
యిలాతిపాయ	62-0-0	65-0-0

మజ్లిస్ అధ్యక్షుని రిట్ దరఖాస్తు

రాష్ట్రహైకోర్టులో విచారణ ప్రారంభం

హైదరాబాద్, జూలై 14

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ వహీద్ ఒవైసీ ప్రజాన దాఖలు చేయబడిన పాలియస్ కార్పస్ రిట్ దరఖాస్తు పై విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజను బెంచి వారు ఈ రోజున ప్రారంభించారు.

ఈ డివిజన్ బెంచి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి కుమారయ్యగారలతో కూడి ఉన్నది.

రజాకార్ నాయకుడు కాశీమ్‌రజ్వీ గత సెప్టెంబరులో పాకిస్తాన్ వెళ్లిపోతూ శ్రీ అబ్దుల్ వహీద్ ఒవైసీని ఆ సంస్థ అధ్యక్షుడుగా నియమించాడని పాఠకులకు తెలిసే ఉన్నది. రాష్ట్రప్రభుత్వం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద జారీ చేసిన ఉత్తరువు ననుసరించి శ్రీ ఒవైసీ గత మార్చి నుంచీ నిర్బంధంలో ఉన్నాడు, ఒవైసీ ప్రజాన రిట్ దరఖాస్తు అతని కుమారునిచే దాఖలు చేయబడింది. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద కస్టడీలోనికి తీసుకొనబడినప్పుడు ఒవైసీ తన కుమారుణ్ణి మజ్లిస్ అధ్యక్షుడుగా పేర్కొన్నాడు.

పోలీసు కమిషనరు కోర్టువారి యెదుట ప్రతివాదాన్ని వివరించే పత్రాన్నిదాఖలుచేస్తూ దరఖాస్తు నిలువదగినది కాదని, డిటన్షన్ ఉత్తరువు సక్రమమైనదని కాదని, దరఖాస్తుదారు వాదించడానికి కారణాలేమీ లేవని అన్నాడు. "డిటెన్షను ఉత్తరువు సదుద్దేశ్యంతో చేయబడింది. రాష్ట్రము యొక్క శేమాన్నీ, శాంతి భద్రతలను కాపాడడానికిగాను చేయబడింది డిటెన్యూ వెలుపల ఉండి అది వరకు చేస్తూ ఉండినట్లే ఉపన్యాసాలుచేస్తూ ఉండినట్లయితే ఉపద్రవకరమైన పరిస్థితి యేర్పడిఉండేది. అట్టి పరిస్థితి యేర్పడకుండా చేయడమే డిటెన్షన్ ఉత్తరువు ఉద్దేశం" అని తాను దాఖలు చేసిన ప్రతివాదంలో పోలీసు కమిషనరు అన్నాడు,

1938 నుంచి 1948లో పోలీసు చర్య జరిగే వరకు మజ్లిస్ చరిత్రను ఈ పత్రం వివరించి ఇలా అన్నది:

"నిజాంసర్వాధికారాన్నప్రపంచముస్లిముల నందరినీ ఏకం చేయడమే మజ్లిస్ ఉద్దేశ్యము. ఈ ఉద్దేశాన్ని నెరవేర్చుటకోడానికిగాను హైదరాబాద్ రాష్ట్రపౌరులలోవారు ముస్లిమ్‌అభిమానాన్ని పురిగొల్పారు. ముస్లిములందరు ఏకతాత్రంక్రిందికి రావాలని ప్రబోధించారు దౌర్జన్య సహితమైన పద్ధతులను అవలంబించడానికీ, ప్రజలను భయభ్రాంతులను చేసే పద్ధతులను అవలంబించడానికీ వారెన్నడు సంశయించలేదు, ఈ సంస్థతో తనకు సంబంధంలేదని దరఖాస్తుదారు వాదించడం నిరర్థకం. డిటెన్యూ రజాకార్ సంస్థలో సాలార్ (నాయకుడు)గా ఉండినాడు, రజాకార్ల దుస్తులను ధరించాడు. పాకిస్తాన్‌కు వెళ్లిపోతూ రజాకర్ నాయకుడు కాశీమ్ రజ్వీ అయనను మజ్లిస్ నాయకుడుగా నియమించాడు. కాశీమ్‌రజ్వీ అవలంబిస్తూ ఉండిన విధానానికి భిన్నమైన విధానాన్ని తాను ఎల్లప్పుడూ అవలంబిస్తూ ఉండేవాడనని దరఖాస్తు దారు ఇప్పుడు వాదించడం నిష్ప్రయోజనం. సంస్థతో సంబంధాన్ని అతడు వదలుకొని ఉండవచ్చు కాని, అతడు అలా చేయలేదు. కోరినంతనే మజ్లిస్ అధ్యక్ష పదవిని అతడు స్వీకరించాడు అంతేగాక సంస్థకు మొదట పెట్టిన పేరనే అతడు సంస్థ కార్యకలాపాలను సాగించ గోరాడు. సంస్థ పేరు మార్చడానికి అతడు ఇష్టపడలేదు సంస్థ పాత సాంప్రదాయాలను ఉపయోగించుకోవడమే ఇందుకు కారణం. సంస్థకు ఏవోకీర్తి ప్రతిష్టలు ఉన్నవని తలంచి ఆ కీర్తి ప్రతిష్టలను ఉపయోగించుకోడమే ఇందుకు కారణం" అని తాను కోర్టులో దాఖలుచేసిన పత్రంలో పోలీసు కమిషనరు తెలిపాడు.

పాట్నాలో 36 మరణాలు

పాట్నా, జూలై 15

పాట్నాలోను, బీహార్ షెరీఫ్ (పాట్నాజిల్లా) లోను గత ఆరువారాలలో కనీసం 36 మంది మెదడువాపు వల్ల చనిపోయినట్లు తెలుస్తున్నది.

జూన్ నెలారంభంనుంచి జూలై 13 వ తేదీవరకు పాట్నాలోని పిల్లల ఆస్పత్రిలో 41 మంది ఎన్‌కెఫాలిటిస్ రోగులు ప్రవేశ పెట్టబడినారు. వీరిలో 26 మంది మరణించారు.

బీహార్‌లో వైరస్ లేబొరేటరీ లేదు గనక, ఇవి ఎన్ కె ఫాలిటస్ కేసులు అని ఖచ్చితంగా చెప్పడానికి వీలులేక పోయినప్పటికీ, రోగ లక్షణాలను బట్టి మాత్రం ఈ వ్యాధి అదేనని నిర్ణయించబడినది.

జూలై 12తో అంతమైన వారంలో బీహార్ షెరీఫ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో 12 మంది చేర్చుకోబడగా ఇందులో 10 మంది మరణించారు.

నాల్గు లక్షల ఖర్చుతో ఆంధ్ర ప్రాంతంలో థియేటర్ నిర్మాణం

రాష్ట్ర సంగీత నాటక ఎకాడమీ యోచన

కొత్తగూడెం, జూలై 15

సుమారు నాల్గు లక్షల ఖర్చుతో ఆంధ్ర ప్రాంతంలో ఒక థియేటర్ నిర్మించాలన్న ప్రతిపాదనపై ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ తీవ్రంగా పరిశీలిస్తున్నదని శ్రీ ఎం. ఎస్. రామాచారి నిన్న ఇక్కడ వెల్లడించారు.

రాష్ట్రంలో నృత్యనాటక, సంగీత, జానపద కళలను అభివృద్ధి పరచడానికిగాను ప్రస్తుతం పని చేస్తున్న సంస్థల స్థితిగతులను పరిశీలించడానికిగాను ఖమ్మం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించడానికి సంగీత నాటక ఎకాడెమీ శ్రీ రామాచారిగారిని నియమించినది.

సింగరేణి కాలరీస్ రిక్రియేషన్ క్లబ్బు ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు శ్రీమతి వాణి రమణారావుగారి అధ్యక్షతన గత రాత్రి ఏర్పాటు చేయబడిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ రామాచారి ఏయే సంస్థలకైతే వారి ప్రతిభను ప్రదర్శించడానికి కొంత ప్రోత్సాహం అవసరమున్నదో వాటికి వీలైనంత వరకు ఎకాడమీ సహాయం చేయగలదని అన్నారు. క్లబ్బు ఆవరణలో సర్వాంగ శోభితమైన ఒక బహిరంగ ఆడిటోరియమ్‌ను కట్టించడంలో కాలరీల యాజమాన్యవర్గంవారు ప్రదర్శించిన శ్రద్ధ తమకు చాలా సంతోషాన్ని కల్గించినదని కూడా ఆయన అన్నారు.

వాల్తేర్ విశ్వవిద్యాలయంలో ఉన్న ఆడిటోరియమ్ తరువాత అంత ఉత్తమమైన ఆడిటోరియమ్ మన రాష్ట్రంలో ఇదొక్కటేనని, ఈ ఆడిటోరియమ్‌ను కల్గిఉన్న ఈ పారిశ్రామిక పట్టణపు కళాకారులు, యాజమాన్య వర్గంవారు అభినందనీయులని ఆయన అన్నారు. పట్టణంలోని వివిధ నాటక సమాజాలన్నీ ఎప్పటికప్పుడు ఎకాడెమీకి తమ అవసరాలను తెల్పుకోడానికి ఒక సంయుక్త కమిటీ ఏర్పరచుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

సింగరేణికాలరీల డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ ఎం. శ్యామ్ మోహన్ మాట్లాడుతూ కాలరీ యాజమాన్యం సంక్షేమవిభాగంపైన ఇప్పుడు పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నదని అన్నారు. కొత్తగూడెం నాటకోత్సవం సమర్థవంతంగా పనిచేయడానికి సంయుక్త కమిటీ అవసరమని ఆయన కూడా అన్నారు.

బహిరంగ ఆడిటోరియమ్ వర్షాకాలంలో, శీతాకాలంలో ఉపయోగపడడం గనుక ఇక్కడ ఒక ఎక్స్‌పెరిమెంటల్ థియేటర్‌ను నిర్మించాలని శ్రీ రెడ్డి రాఘవరావు సూచించారు, శ్రీ జోగారావు కూడా సంయుక్త కమిటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

శ్రీ రామచారిగారు సమాధానమిస్తూ ఈ ప్రముఖ పారిశ్రామిక పట్టణంలో నాటకాల పట్ల శ్రద్ధాసక్తులు కూడా మెండుగా ఉన్నాయి గనుక ఇక్కడ ఎక్స్‌పెరిమెంటల్ థియేటర్ నిర్మించాలని సిఫార్సు చేస్తానన్నారు నాటక సమాజంవారు కార్మికులను కూడా ఆకర్షించే నాటకాలను ప్రదర్శించాలని దానివల్ల కార్మికులలో కూడా అంతర్హితంగా ఉన్న ప్రతిభ వెల్లడవుతుందని సలహా ఇచ్చారు,

శ్రీమతి వాణి రమణారావు మాట్లాడుతూ కొత్తగూడెంలో ఎక్స్‌పెరిమెంటల్ థియేటర్ కట్టాలని ఎకాడెమి అధ్యక్షుడు శ్రీ ఆర్. వి రామకృష్ణరాజును తాము కూడా కోరతామన్నారు,

పాక్ ఎన్నికల ప్రచారంలో భారతదేశంపై అభాండాలు

ముస్లింలీగ్ నాయకుని వింత వైఖరి

లాహోర్, జూలై 14

కాశ్మీర్ సమస్యపైన, నదీజలాల వివాదంపైన భారతదేశం న్యాయమైన పరిష్కారానికి అంగీకరించక పోతే భారతదేశంపై పాకిస్తాన్ యుద్ధం ప్రకటించక తప్పదని ముస్లింలీగ్ నాయకుడు ముంతాజ్ దౌల్తానా నేడు అన్నారు.

లాహోర్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న శ్రీ దౌల్తానా భారత, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధమేవస్తే పాకిస్తాన్ స్థాపన సమయంలో వలెనే ఈ సారి కూడా ముస్లిములు,హిందువులను ఘోరంగా ఓడించగలరని అన్నాడు.

1953 వరకు ముస్లింలీగ్ అధికారంలో ఉన్నన్ని రోజులు కాశ్మీర్‌పై తన అంతర్జాతీయ ఒప్పందాలను బహిరంగంగా ఉల్లంఘించే ధైర్యం ప్రధాని నెహ్రూకు లేకుండేదని, ఈనాడు అధికారం బలహీనులు, అసమర్థులు అయిన వారిచేతులలోకి వెళ్ళినదిగనుక నెహ్రూ ప్లెబిసైట్ జరిపించటం జరగదని బహిరంగంగా ప్రకటించ గల్గుతున్నాడని దౌల్తానా అన్నాడు.

ఈనాడు అధికారంలో ఉన్న పాకిస్తాన్ నాయకులు ఒకనాడు పాకిస్తాన్ స్థాపనను వ్యతిరేకించిన వారేనని, వారు పాకిస్తాన్‌కు వ్యతిరేకులని, "హిందూ సామ్రాజ్య వాదం ఎంతట్లనిదండుచేత వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రజలంతా ముస్లింలీగ్‌కే ఓటు చేయాలని" దౌల్తానా అన్నాడు,

నగరంలో స్వాతంత్ర్య దినోత్సవాలు

సామాన్యప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనటానికి ఏర్పాట్లు

హైదరాబాద్, జూలై 15

ఆగస్టు 15 వాడు జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలలో సామాన్య ప్రజలు పూర్వంకంటె అధికసంఖ్యలో పాల్గొనేటట్టు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది. స్వాతంత్ర్య దినాన్ని సామాన్యప్రజలు ఆనందోత్సవాలుజరుపుకునే దినంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యములు.

ఈ లక్ష్యసాధనకు రాష్ట్ర మంత్రివర్గం నేడిక్కడ సమావేశమైనప్పుడు ఉత్సవ కార్యక్రమాన్ని సిద్ధపరచడానికి ఒకకమిటీని నియమించినది.

లండన్, జూలై 15

ఇరాక్‌లో జరిగిన సైనిక విప్లవం ప్రపంచ ఉద్రిక్తతను పెంచదన్న ఆశాభావాన్ని సింహళ ప్రధాని శ్రీ బండారునాయకే నేడిక్కడ ప్రకటించారు,

ఆలహాబాద్‌లో నెహ్రూ పర్యటన

(1వ పేజీ తరువాయి)

ప్రధానికి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చిన వారిలో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ చతుర్భుజశర్మ, రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మంగ్లాప్రసాద్, సాంఘిక భద్రతా శాఖా మంత్రి శ్రీ ముజఫర్ హుస్సేన్, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బహుగుణ మొదలైన ప్రముఖులు ఉన్నారు.

శ్రీ నెహ్రూ చాలా ఉల్లాసంగా ఉన్నట్లు కనిపించారు. ఒక ఆవరణలో నిలిచి ఉన్న ప్రజలవద్దకు నడిచివెళ్ళి వారు సమర్పించిన పుష్పహారాలను స్వీకరించారు. పిల్లల కుజాలను ప్రేమతోతట్టి పుష్పహారాలను వారికి ఇచ్చారు.

తరువాత ప్రధాని తన పూర్వీకుల నివాసమైన ఆనందభవనానికి పైన ఆచ్ఛాద నేమీలేని కారులో వెళ్ళారు. బమ్‌రౌలి విమానాశ్రయం నుంచి ఆనంద భవనానికి వెళ్ళే 9 మైళ్ళ మార్గం పొడుగునా స్త్రీలు పురుషులు, పిల్లలు కారులు దిర్చి నిలుచున్నారు. నెహ్రూకారు తమ ప్రక్కగా వెళ్ళినప్పుడు పిల్లలు "చాచానెహ్రూ జిందాబాద్" అనే నినాదాలు చేశారు ప్రజలు ప్రధానికి పుష్పహారాలు సమర్పించడానికి వీలుగా అనేక చౌరస్తాలలో కారును ఆపారు.

ప్రధాని ఆనంద భవనంలో ఒకగంట సేపు ఉన్నారు. స్థానిక కాంగ్రెస్ వాదులతోనూ ఇతరులతోనూ సంభాషించిన మీదట కారులో జిల్లాలో తట్లు ప్రదేశాలకు బయలుదేరి వెళ్లారు.

సాయంత్రం వారు నగరానికి తిరిగి వచ్చి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

లాయర్ల అరెస్టు

జయపూర్‌లో

జయపూర్, జూలై 15

144వ సెక్షన్‌ను ఉల్లంఘించారన్న నేరంపై పదిమంది వ్యక్తులను-వారిలో చాలా మంది లాయర్లు-పోలీసులు నేడు ఇక్కడ అరెస్టు చేశారు.

బార్ అసోసియేషన్ గది ముందు జూలై 9వ తేదీ నుంచి అమరణ నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ కమలాప్రసాద్ అనే వ్యాపారస్తుడిని, జూలై 10 వ తేదీ నుంచి మాసిక్‌నగర్‌లో నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ రామ్ నారాయణ్ అనే ప్రజా సోషలిస్టు కార్యకర్తని పోలీసులు నిన్న రాత్రి బలవంతంగా తొలగించి పంపివేశారు.

నగరం అంతటా పోలీస్ నిఘా ఏర్పాటు చెయ్యబడినది

ఆగ్రాలో జూలై 14 న ఇద్దరి మరణం

ఆగ్రా, జూలై 15

నిన్న ఇక్కడ 'ఎన్‌కెఫాలిటిస్' వ్యాధి 5 గురికి సోకినట్లు, వారిలో ఇద్దరు మరణించినట్లుతెలిసింది. వీటితో కలుపుకొని ఇక్కడ జూలై 7వ తేదీన ఈ వ్యాధి ప్రారంభమైన నాటినుంచి 34 గురికి వ్యాధి సోకింది, వారిలో 8 మంది మరణించారు.

రాజధాని వార్తలు

నెంబర్ ప్లేట్లులేని సైకిళ్ళు

హైదరాబాద్, జూలై 15

నెంబర్ ప్లేట్లు లేకుండా నడిపిస్తున్న సైకిళ్ళను పట్టుకొనటం మునిసిపల్ అధికారులు నిన్నటినుంచి ప్రారంభించారు నిన్న 116 సైకిళ్ళు పట్టుకోబడినవి వీరినుంచి జరిమానాలు వసూలుచేసి నెంబరు ప్లేట్లు జారీ చేస్తున్నారు

ఇవి ఇలా ఉండగా మునిసిపల్ అధికారులు ఇంతవరకు నెంబర్ ప్లేట్లు తీసుకొనని వారు వీలైనంత త్వరలో తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అమ్మకమునకు

నరసింహనగర్ కాలనీకి ఎదురుగా ఎల్లారెడ్డి మెంటల్ హాస్పిటల్‌కు సమీపంలో నరసమైన ఖరీదు పై 10,285 చ గ స్థలం అమ్మకానికి గలదు. ఇండ్లను, కాలనీలను, ఫ్ల్యాట్లను నిర్మించడానికి అనుకూలమైనది. బస్సులు, నీరు, ఎలక్ట్రిసిటీ, డ్రయినేజి సౌకర్యాలు గలవు కేరాఫ్

మిరర్స్ ఆక్షనర్స్
చత్తాబజార్, ఫోన్: 4360

విజయవంతమైన 4 వ సంయుక్త వారం!

ప్రతిభావారి
దొంగలున్నారు జాగ్రత్త



జి. వరలక్ష్మి.
రిరిజ.
జగ్గయ్య.
రాజనాల
హేమలత.
శివరావు.
గుమ్మడి
పూర్ణా
రిలీజ్

కమల్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

ఇంకా: రాజరాజేశ్వరి—వరంగల్

జయప్రదమైన 4వ సంయుక్త వారం!

జలరుహోవారి రాజనందిని



అంజలి
జి వరలక్ష్మి
కృష్ణకుమారి
గిరిజ
రాగిణి
ఎన్ టి. రామారావు
ఆర్. నాగేశ్వరరావు
రేలంగి
గుమ్మడి
రాజనాల
శర్మ
మహంకాళి

దీపక్—హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలసమయాలు: 6-45, 9-30 ఆటలసమయాలు: 6-00, 9-30.

రామా (చౌదరి) వరంగల్

(Cima) — నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

ఈ చిత్రంలో నటించినంత అద్భుతంగా మధుబాల, ప్రదీప్‌కుమార్ ఏచిత్రంలో నటించలేదు

దీప్ అండ్ ప్రదీప్ వారి

పోలీస్

మధుబాల, ప్రదీప్‌కుమార్, నాదిరా, అశ్వత్‌కుమార్, రాజ్‌మెహరా, కిష్కోస్లా, ధూమల్, మిర్జాముషరాఫ్, ఓంప్రకాశ్, భగవాన్, (గెస్టు ఆర్టిస్టు)

సంగీతం: హేమంతకుమార్ దర్శకత్వం: కాలిదాస్

ప్రభాత్—హైదరాబాద్ అజంతా—సికింద్రాబాద్

ఇవాళ, రేపు ప్రభాత్‌లో మ్యాట్నీ 9-30 గంటలకు మ్యాటినీ గలదు

(Trupix)

శుక్రవారం జూలై 18 వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

ప్రతి కుటుంబానికి చక్కని సందేశాన్నందించే సాంఘిక చిత్రం....

ఎస్. పి. పి. పిక్చర్స్ వారి

ముందడుగు

జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ
హేమలత, వై. వి. రావు

దర్శకత్వం: కృష్ణారావు సంగీతం: మహాదేవన్

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

—CIMA— — రాజశ్రీ రిలీజ్ —